వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 24 డిసెంబర్ 2022

మోడల్ స్కూల్ అందరికి మోడల్‌గా ఉంది

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు,కలకడ, డిసెంబరు 23 ప్రభాతవార్తః

మోడల్ స్కూల్ అందరికి మోడల్‌గా ఉందని పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి కొనియాడారు. శుక్రవారం మండల కేంద్ర మైన కలకడ ఆదర్శ పాఠశాలలో మండ లంలోని అన్ని పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలో ఉపాధ్యాయులు బోదించిన పాఠ్యాంశాలను ఇళ్ల వద్ద చదవడానికి వీలుగా సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ట్యాబులు పంపిణీ చేసి విద్యను సులభతరం చేసేందుకు అవ కాశాలు కల్పించి నట్లు తెలిపారు. రాష్ట్రంలో 8వ తరగతి చదువు తున్న విద్యా ర్థులు సుమారు 5లక్షల 18వేల ట్యాబులను పంపిణీ చేయడం జరిగిం దన్నారు. ప్రతి ట్యాబు రూ.14వేలు నుంచి రూ.15వేలు ఉంటుందని ఈ ట్యాబు లను విద్యార్థులు ఉపాధ్యాయులు పరిపూర్ణంగా వినియోగించు కోవాలని సూచించారు. కార్య క్రమం లో ఎంపీపీ శ్రీదేవి రవికుమార్‌రెడ్డి, కమలాకర్‌రెడ్డి, పాఠశాల కమిటీ ఛైర్మన్ మస్తాన్ అహ్మద్, సర్పంచిలు రాజగోపాల్‌రెడ్డి, ప్యారిజాన్, షావతలి విద్యార్తులు పాల్గొన్నారు.

కమలాపురం అభివృద్ధికి పెద పీట : సిఎం జగన్

- కమలాపురం బహిరంగ సభలో ప్రజనుద్దేశించి ప్రసంగించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి

- కమలాపురం నియోజకవర్గ ప్రగతి రాష్ట్రానికి ఆదర్శం కావాలి

- పులివెందుల పట్టణ పరిధిలో రూ.904.8 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

- చెన్నూరు చెక్కర ఫ్యాక్టరీ కార్మికులకు జీతాలు విడుదల

కమలాపురం, డిసెంబరు 23, ప్రభాతవార్త:

కమలలాపురం నియోజకవర్గం రాష్ట్ర అభివృద్ధికి ఆయువు పట్టు కావాలని.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగించారు. మూడు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం కమలాపురం నియోజకవర్గ కేంద్రానికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అక్కడి సీఎస్ఐ చర్చీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కమలాపురం నియోజకవర్గలో రూ.904.8 కోట్ల వ్యయంతో నిర్మించతలపెట్టిన 8 రకాల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖామంత్రి అంజాద్‌బాషా, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, రాష్ట్ర పరిశ్రమల శాఖ డైరెక్టర్ జి.సృజన, కడప ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డి, ఉమ్మడి జిల్లాల జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, ఎమ్మెల్సీ డీసీ గోవిందిరెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డా.సుధా, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, కడప నగర మేయర్ సురేష్‌బాబు, జిల్లా కలెక్టర్ విజయరామరాజు, జేసీ సాయి కాంత్‌వర్మ, ఆర్డీసీ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి దివంగత నేత డా.వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కమలాపురం నియోజకవర్గ పరిధిలో దాదాపు రూ.904.8 కోట్లకు పైగా వ్యయంతో వివిధ రకాల అభివృద్ధి పనులకు సంబంధించి సీఎం శంకుస్థాపనలు చేశారు. వాటి వివరాలు.. కడప నగరానికి సమీపంలోని కొప్పర్తి గ్రామ పరిధిలో రూ.221కోట్ల వ్యయంతో ఏపీఐఐసీ ఆధ్వర్యంలో 6914 ఎకరాల్లో రూపుదిద్దుకుంటున్న వైఎస్ఆర్ జగనన్న పారిశ్రామిక వాడలో నీఇ అవసరాల నిమిత్తం బ్రహ్మంసాగర్ రిజర్వాయర్ నుంచి నీటి సరఫరా, నీటి స్టోరేజ్ చేసేందుకు రూ.188 కోట్ల వ్యయంతో చేపట్టనున్న నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అదే కొప్పర్తి పారిశ్రామికవాడలో రూ.34.50 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఎగ్జిక్యూటీవ్ సెంటర్ నిర్మాణ పనులకు, అలాగే రూ.54.00 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న లాజిస్టిక్ పార్క్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రోడ్లు భవనాల శాఖకు సంబంధించి రూ.8.00 కోట్ల వ్యయంతో కోగటం-పాయసంపల్లె రోడ్డు మరమ్మతు పునరుద్ధరణ పనులు, రూ.3.28 కోట్లతో ఖాజీపేట-కమలాపురం రోడ్డు (సంబటూరు వరకు) రోడ్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కమలాపురం పట్టణ ప్రజా అవసరాల ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని కమలాపురం పట్టణ నడిబొడ్డున రైల్వే ఓవర్ బ్రిడ్జీ (ఆర్ఓబీ) ఏర్పాటుకు రూ.39 కోట్ల వ్యయ అంచనాకు మించి 19.99% అధికంగా గుత్తేదారులకు చెల్లిస్తూ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ ఆర్ఓబీ నిర్మాణం పూర్తయితే కమలాపురం పట్టణ వాసులకు దశాబ్దాల కాలం నుంచి ఎదుర్కొంటున్న రైల్వే గేటు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. కమలాపురం పట్టణంలో ఇరుకు రోడ్ల విస్తరణకు వాణిజ్య పరమైన నిర్మాణాలను తొలగించకుండా, అవసరాల సౌలబ్యం కోసం పట్టణానికి వెలుపల బైపాస్ రోడ్డును నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. చేపట్టిన భూ సేకరణ పనుల కోసం రూ.16 కోట్లు, బైపాస్ రోడ్డులోని రైల్వే ఓవర్ బ్రిడ్జీ,రెండు అప్రోచ్ లింక్ రోడ్లకు గాను రూ.72 కోట్లు మంజూరు చేసి సంబంధిత పనులకు కూడా శంకుస్థాపన చేశారు. రూ.25.70 కోట్ల వ్యయంతో కడప-ఓబులంపల్లి, రామనపల్లె-రాచనాయపల్లి రోడ్డును 16 కి.మీ మేర డబుల్ లేన్ రోడ్డుగా అభివృద్ధి పరిచే నిర్మాణ పనులకు గాను శంకుస్థాపన చేశారు. రూ.22.20 కోట్ల వ్యయ అంచనాతో వల్లూరు-ఆదినిమ్మాయపల్లె రోడ్డు, చిన్నమాచుపల్లె-పుష్పగిరి రోడ్లను డబుల్ లేన్ రోడ్లుగా విస్తరిస్తూ గ్రామాల మధ్యలో సిమెంట్ రోడ్లను నిర్మించే పనులకు గాను శంకుస్థాపన చేయడం జరిగింది. ఎన్‌హెచ్-716 పరిధిలోని రేణిగుంట-కడప-ముద్దనూరు జాతీయ రహదారిపై కమలాపురం పట్టణ శివార్లలో పాపాఘ్ని నదిపై రూ.82.2 కోట్లతో ఏర్పాటు కానున్న నూతన వంతెన (హైలెవెల్ బ్రిడ్జీ) నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే పారిశ్రామిక, వాణిజ్య ముఖ్య పట్టణాలైన తాడిపత్రి, ముద్దనూరు, ఎర్రగుంట్ల, కడప, రాజంపేట, తిరుపతి, చెన్నై నగరాలను కలిపే రవాణా వ్యవస్థ మరింత పటిష్టమవుతుంది. అంతేకాకుండా ఈ మార్గం సుప్రసిద్ధ పుణ్య క్షేత్రాలైన శ్రీకాళహస్తి, తిరుమల, ఒంటిమిట్టలను కలుపుతుంది. గాలేరు-నగరి సుజల స్రవంతి(జీఎన్ఎస్ఎస్) ఫేజ్-1 ప్యాకేజీ-2 కింద మిగులు పనులకు సంబంధించి రూ.212.89 కోట్లతో పలు నిర్మాణ పనులు చేపట్టేందుకు శంకుస్థాపన చేశారు. ఈ పనులు పూర్తయితే నియోజకవర్గంలోని కమలలాపురం, వీ.ఎన్ పల్లె మండలాలతో పాటు జమ్మలమడుగు నియోజకవర్గంలోని ముద్దనూరు, ఎర్రగుంట్ల మండలాల్లో మొత్తం 35వేల ఎకరాల ఆయకట్టు భూములకు మేలు చేకూరనుంది. కమలాపురం నగర పంచాయతీ ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు గాను రూ.58.20 కోట్ల వ్యయంతో సమగ్ర తాగునీటి సరఫరా పథకం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. కమలాపురం పట్టణంలో వర్షం నీరు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణ పనులకు గాను రూ.7.99 కోట్ల వ్యయ అంచనాతో పనులకు శంకుస్తాపన చేయడం జరిగింది. కమలాపురం పట్టణ అభివృద్ధి సుందరీకరణలో భాగంగా రూ.5.70 కోట్ల వ్యయంతో సెంట్రల్ మీడియన్లు, జంక్షన్లు, ఆర్చ్‌లు తదితర అభివృద్ధి నిర్మాణ నులకు శిలా ఫలకం చేయడమైనది. రూ.18.60 కోట్ల వ్యయంతో కమలాపురం నగర పంచాయతీలో మురుగు నీటి శుద్ధి నిర్మాణ పనులు మరియు రూ.3 కోట్ల రూపాయలతో మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కమలాపురం పట్టణంలో 160 సంవత్సరాల చారిత్రక ప్రాముఖ్యం కలిగిన దర్గా ఏ హజరత్ అబ్దుల్ గఫార్ షా ఖాద్రి దర్గా అభివృద్ధి కోసం రూ.2.45 కోట్ల వ్యయంతో ఫంక్షన్ హాలు మరియు కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడమైంది. రాష్ట్రానికి సంబంధించిన వైఎస్ఆర్ జిల్లాలో రూ.15కోట్ల వ్యయ అంచనాతో ఆప్కాబ్ (ఏపీసీఓబీ) శిక్షణా కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడమైంది.

ఈ శిక్షణ కేంద్రం ద్వారా ఆప్కాబ్ డీసీసీబీ, పీఏసీఎస్ ఉద్యోగులకు నిరంతరం శిక్షణ కార్యక్రమాల నిర్వహణ చేపట్టడం జరుగుతుంది. కాగా ఉమ్మడి ఏపీ రాష్ట్ర విభజన తరువాత హైదరాబాదులో ఉన్న ఆప్కాబ్ ట్రైనింగ్ సెంటర్ తెలంగాణ రాష్ట్రానికే పరిమితం కావడంతో మన రాష్ట్రానికి నూతనంగా ఈ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాల్సిన అవసరం వచ్చింది. రూ.36 కోట్ల వ్యయ అంచనా వ్యయంతో కమలాపురం మండలం ఎల్లారెడ్డిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలో 5 ఎకరాల సువిశాలమైన ప్రదేశంలో నూతన బాలుర గురుకుల పాఠశాల నిర్మాణ పనులు చేపట్టుటకు శంకుస్తాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట్ర కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, కడప, బద్వేలు, ఆర్డీవోలు ధర్మచంద్రారెడ్డి, వెంకట రమణ, డ్వామా, డీఆర్డీఏ పీడీలు యధుభూషణ్‌రెడ్డి, పెద్దిరాజు, తదితర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పెద్ద దర్గాలో సందర్శించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో దర్గా మజర్ల వద్ద పూలచాంద్ సమర్పణ

కడప, డిసెంబరు 23, ప్రభాతవార్త:

మత సామరస్యానికి ప్రతీకగా, మహిమాన్విత సూఫీగా వెలుగొందుతున్న.. అమీన్ పీర్ దర్గాను సందర్శించడం తన అదృష్టంగా, పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆనందాన్ని వ్యక్తం చేశారు. శుక్రవారం మధ్యాహ్నం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. కడప అమీన్ పీర్ (పెద్ద దర్గా) దర్గాను సందర్శించి.. ప్రభుత్వ లాంఛనాలతో పూల చాదర్ సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు..జిల్లా ఇంచార్జి మంత్రి ఆది మూలపు సురేష్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, నగర మేయర్ సురేష్ బాబు, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, కడప నగర పాలక కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్,వక్ఫ్ బోర్డు చైర్మన్ ఖాదర్ బాషా, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ... "మత సామరస్యానికి ప్రతీక అయిన కడప అమీన్ పీర్ దర్గాను సందర్శించడం నా అదృష్టంగా భావిస్తున్నాను" అని ఆనంద పరవశులయ్యారు. మధ్యాహ్నం కడప విమానాశ్రయం నుండి రోడ్డు మార్గాన అమీన్ పీర్ దర్గా ప్రాంగణానికి చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి దర్గా ప్రతినిధులు దర్గా సంప్రదాయ లాంఛనాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా పెద్ద దర్గా ప్రధాన మందిరంలోకి ముఖ్యమంత్రిని సాదరంగా పీఠాధిపతి హరిఫుల్లా హుస్సేని,దర్గా కమిటీ సభ్యులు ఆహ్వానించారు. అనంతరం దర్గా సేవలో నిరంతరం అంకితమౌతున్న.. దర్గా ముజావర్లు,దర్గా కమిటీ సభ్యులను,చౌదరీ కలీఫాలను.. దర్గా పీఠాధిపతులు హజరత్ ఖ్వాజా సయ్యద్ షా ఆరీఫుల్లా హుసేనీ సాహెబ్ ముఖ్యమంత్రికి పరిచయం చేశారు.అనంతరం దర్గా పీఠాధిపతుల వారిచే "సూఫీ సర్మాన్ట్ సానీ షిలాక్" సంప్రదాయం ప్రకారం ముఖ్యమంత్రికి తలపాగా (పేటా) అలంకరణ చేసి, మెడలో షేలా (కండువా), ఇలాచి (దండ) దరింపజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో.. దర్గా మేనేజర్ ఎస్ఎండీ అలీఖాన్, ముజావర్ అమీర్, దర్గా కోఆర్డినేటర్ కుతుబుద్దీన్,నగర డిప్యూటీ మేయర్ ముంతాజ్ బేగం, హజ్ హౌస్ చైర్మన్ గౌసుల్లాజాం, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖాధికారులు, అహ్మద్ బాషా,షేక్ ఉమెర్, రెవెన్యూ శాఖా అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు, దర్గా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పేదవాని సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

-వారంలోపు మ్యాపింగ్, జియో ట్యాగింగ్ పూర్తి చేయాలి

-కలెక్టర్ గిరీషా పిఎస్

రాయచోటి. డిసెంబర్ 23 ప్రభాతవార్త

ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పట్టణ ప్రాంతాలలో జగనన్న లేఔట్ గృహ నిర్మాణ అంశంపై తహశీల్దార్, ఎంపిడివోలు హౌసింగ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లుతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రాంత లేఔట్‌లలోని ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇందులో భాగంగా ఆయన నియోజవర్గాలలో ప్రారంభించిన వాటిలో ఇంకను 3192 ఇండ్లకు మ్యాపింగ్, జియో ట్యాగింగ్‌ను పూర్తి చేయాలని ఆదేశించారు. మ్యాపింగ్ జియో ట్యాగింగ్ చేయడంలో గల ఇబ్బందులు సమస్యలపై మండల ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లతో కలెక్టర్ వివరాలను ఆరా తీశారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు తెలిపిన సమస్యలను పరిష్కరించేలా డీఈలు, ఈఈలు దృష్టి సారించాలని ఆదేశించారు. గృహ నిర్మాణంలో వారం వారం ఆయా దశలవారిగా తదుపరి దశస్థాయికి ఇండ్ల నిర్మాణం జరగాలని ఈ మేరకు గృహ నిర్మాణ శాఖ కృషి చేయాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలలో సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో హౌసింగ్ పిడి శివయ్య, డిఆర్‌డిఎ పిడి నారాయణ, ఆర్‌డబ్ల్యుఎస్, పిఆర్ఎస్ఈలు ప్రసన్నకుమార్, సురేష్‌కుమార్, ఎంపిడివోలు, తహశీల్దార్‌లు, గృహనిర్మాణ శాఖ డిఈలు, ఈఈలు మండల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న సిఎం

నరాల వ్యాధితో బాధపడుతన్న చిన్నారికి రూ.లక్ష సహాయం

కడప, డిసెంబర్ 23 ప్రభాతవార్త

ప్రతినిధి :

ముఖ్యమంత్రి కడప పర్యటనలో ఆయనను కలసి తమ కుమారిని అనారోగ్య సమస్యను వివరించిన భూమాయపల్లె గ్రామానికి చెంది ఓబులేసు వెంటనే స్పందించిన సిఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం తరపున సహాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అవసరమైన చర్యలు తీసుకోవాలని సిఎం కలెక్టర్‌ను ఆదేశిచిండంతో ఆ నిరుపేద ఓబులేసు ఆనందానికి అవదులు లేవు. నగరంలోని పటేల్ రోడ్డు వద్ద సిఎంను కలవడానికి ఓబులేసు తన కుమారుడిని వీల్‌ఛైర్‌లో కుర్చబెట్టుకొని ఉండడం గమనించిన సిఎం కావ్వాయి ఉన్నా సిఎం కారు దిగి అతని వద్దకు రావడం జరిగింది. తన కుమారుడు నరసింహులు 12 సంవత్సర నుంచి నరాల సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని సిఎం దృష్టికి తీసుకెళ్ళారు. స్పందించిన సిఎం నరసింహా కుటుంబానికి తక్షణం రూ.లక్ష ఆర్థిక సహాయం చేయా చిన్నారికి మెరుగైన వైద్యానికి ఎంత ఖర్చు అయిన ఎక్కడైనా సరే చికిత్స చేయించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. మరోసారి ముఖ్యమంత్రి తన మానవత్వాన్ని చాటుకున్నారు. సిఎం స్పందనతో బాధిత కుటుంబం సంతోషం వ్యక్తం చేసింది. మా కుమారుడుకు మెరుగైన వైద్యం అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జీవితాంతం ముఖ్యమంత్రి కుటుంబానికి రుణపడి ఉంటామని తెలిపారు.

బైజూస్ పాఠాలతో బంగారు భవిష్యత్తు

ట్యాబ్‌ల ద్వారా నాణ్యమైన విద్య - డిఈవో రాఘవరెడ్డి

సంబేపల్లి.డిసెంబర్ 23 ప్రభాతవార్త

ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలో చదివే విద్యార్థులందరికి బైజుస్ పాఠాలతో బంగారు భవిష్యత్తు సమకూరుకున్నదని అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారి ఎద్దుల రాఘవరెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ నాణ్యమైన విద్యకోసం బైజూస్ పాఠాలతో కూడిన ట్యాబ్‌లను 8వ తరగతి విద్యార్తులకు వారికి బోధించే ఉపాద్యాయులకు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ట్యాబ్‌ల ద్వారా క్లాస్ బయట కూడా ఒక రోజులో ఉన్న 24 గంటలు పాటు విద్యార్థులు సబ్జెక్ట్‌ను నేర్చుకోవడానికి వీలు కలుగుతుందన్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన మరొక ముఖ్యఅతిథి డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఇంతవరకు కేవలం శ్రీమంతుల పిల్లలకే అందుబాటులో ఉన్న ఈ అవకాశాన్ని రాష్ట్రంలోని ప్రతి పేదింటి పిల్లలకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న కానుక ట్యాబ్‌ల పంపిణీ అన్నారు. మెరుగైన చదువులు దిశగా ప్రభుత్వ ముందుకు సాగడం జరుగుతు ఉందన్నారు. ట్యాబ్‌ల పంపిణీ సందర్భంగా బాగా మాట్లాడిన పదవ తరగతి విద్యార్తిని సాయి కీర్తనకు 1500 రూపాయలు నగదు బహుమతి అందజేశారు. అనంతరం స్థానిక వైసిపి నాయకులు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ఒక్కొక్క విద్యార్తిపై 16500కు పైగా మార్కెట్ విలువ గల ట్యాబ్ దాదాపు 15500 విలువ గల కంటెంట్‌తో కలిపి ప్రతి 8వ తరగతి విద్యార్థికి 32 వేల రూపాయలుకు పైగా ఖర్చు ప్రభుతవ ం చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి శ్యామల, సర్పంచ్ అంచల రామచంద్ర, పాఠశాల విద్యాకమిటి చైర్మన్ బుజ్జిరెడ్డి, మాజీ చైర్మన్ వాసుదేవరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి, నాయకులు రమేష్‌రెడ్డి, పాఠశాల ఉపాద్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పక్కా ప్రణాళిక రచించారు. పక్కా వ్యూహం పన్నారు. పక్కా దందాకు పన్నాగం పన్నారు. ముఖ్యనేత పావులు కదిపారు. ప్రభుత్వ పథకాన్ని తమకు అనుకూలంగా మలచుకొన్నారు. పేరుకే జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్. కానీ ముఖ్యనేత అనుచురులకు స్మార్ట్‌గా పార్టనర్‌షిప్ కల్పించినట్లు తెలుస్తోంది. తెరవెనుక రియల్ దందా జరిగింది. రెవెన్యూ రికార్డులు పరిశీలిస్తే రాజంపేట ఎంఐజి లేవుట్ ఏర్పాటు వెనుక పక్కా స్కెచ్ పనిచేసింది. పేరుకే ప్రభుత్వ లేఅవుట్. చుట్టూ వారే. వారి భూముల ధరలకు రెక్కలు వస్తాయి. అందుకే ఈ టౌన్‌షిప్‌ను ఇక్కడ ఏర్పాటు చేశారని స్పష్టంగా తెలుస్తోంది. 'వార్త' అందిస్తోన్న ప్రత్యేక కథనమిది.

చుట్టూ వారే...!!

రాజంపేట ఎంఐజి లేవుట్ వెనుక పక్కా వ్యహం - జగనన్న స్మార్ట్ 'టౌన్‌షిప్'

'ముఖ్యనేత' అనుచరులకు 'పార్టనర్ షిప్'

టెండర్లు పిలిచిన అన్నమయ్య డెవలప్‌మెంట్ అథారటి

రాజంపేట అర్బన్, డిసెంబరు 23 ప్రభాతవార్త

కడప - రేణిగుంట జాతీయ రహదారికి సమీపంలోనే అన్నమయ్య అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి మధ్యతరగతి ప్రజల కోసం జగనన్న స్మార్ట్‌టౌన్‌షిప్ పేరుతో ఎంఐజి లేఅవుట్‌ను ఏర్పాటు చేస్తోంది. తాళ్లపాక గ్రామ పొలంలోని సర్వేనంబరు 1271లో 9.92 ఎకరాల విస్తీర్ణంలో ఈ టౌన్‌షిప్‌ను ఏర్పాటు చేస్తోంది. ఈ మేరకు బుధవారం అనుడా ఛైర్మన్ సింగసాని గురుమోహన్, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిలు రాజంపేటలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని బ్రోచర్‌ను కూడ ఆవిష్కరించారు. మొత్తం ఈ లేఅవుట్‌లో 111 ప్లాట్లను ఏర్పాటు చేస్తున్నారు. తద్వారా అన్నీ అమ్ముడుపోతే ప్రభుత్వానికి సుమారు 16 కోట్లు ఆదాయం వస్తుంది. లేఅవుట్‌లో 60 అడుగుల తారురోడ్లు, 40 అడుగుల సిమెంట్‌రోడ్లు, భూగర్భ మురుగు కాలువలు, నిరంతరం విద్యుత్తు సరఫరా, సెంటర్‌లైటింగ్, పార్కులు ఏర్పాటు చేస్తామని అనుడా బ్రోచర్‌లో పేర్కొంది. ఇక అసలు కథ తెరవెనుక బాగానే జరిగింది. ఈ లేవుట్ చుట్టుపక్కల ముఖ్యనేత అనుచరులకు సుమారు 75 ఎకరాల భూములు ఉన్నట్లు తెలుస్తోంది. మొదట ఈ 75 ఎకరాల్లోనే ఎంఐజి లేవుట్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. భూములు పొందిన నేతలు ఎంఐజి లేవుట్‌కు తమ భూములు ఇచ్చేందుకు ససేమిరా అన్నారు. ఈ భూముల వివరాలన్ని ప్రస్తుతం రాజంపేట ఆర్‌డిఒ కార్యాలయంలో కీలక స్థానంలో ఉన్న ఓ మహిళా అధికారి వద్ద ఉన్నట్లు తెలుస్తోంది. ఈ 75 ఎకరాల భూములు అన్నీ డికెటివి కావడం విశేషం. అయితే అసైన్‌మెంట్ కమిటిల్లో పక్కాగా పొందినవారు కొందరైతే గుట్టుచప్పుడు కాకుండా అసైన్‌మెంట్ కమిటీ లేకుండానే రెవెన్యూ రికార్డుల్లో భూములు పొందిన నేతలు మరికొందరు. అంతేగాకుండా అసైన్‌మెంట్ కమిటీల్లో భూములు పొందినవారి నుంచి కొనుగోలు చేయడం వెనుక పెద్ద కథే ఇక్కడ జరిగింది. వారి పేర్లతోనే మన్నూరు సహకార సొసైటీలో రుణాలు తీసుకొన్నట్లు తర్వాత వారు రుణాలు చెల్లించకపవడంతో వేలం వేయడం ద్వారా రుణసమ్మును చల్లించి తమ పేర్లతో కొందరు మార్చుకొన్నట్లు సమాచారం. అంతేగాకుండా మరికొందరు సొసైటీలో వేలం పాట ద్వారా అసైన్డ్ భూములు దక్కించుకొని కోర్టుకు వెళ్లి తమపేరుతో రిజిస్ట్రేషన్ మరికొందరు చేయించుకొన్నారు. అంతేగాకుండా ఆన్‌లైన్ చేయించుకొన్నారు. అంతేకాదు కొందరు నేతలు 6 నెలల క్రితం ఇక్కడి నుంచి బదిలీ అయిన తహశిల్దారుతో కోట్ల రూపాయల విలువైన భూములను రెవెన్యూ రికార్డుల్లో ఎక్కించుకొన్నారు. ఈ విలువైన భూముల వ్యవహారం రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం(సిఎంఒ)కు వెళ్లడంతో విచారణకు ఆదేశాలు జారీ అయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో కడప జిల్లా కలెక్టర్ విజయరామరాజు విచారణకు ఆదేశించారు. ఈ విచారణలో అక్రమంగా ఆన్‌లైన్ చేసిన భూములన్నింటిని వెబ్‌ల్యాండ్ నుంచి తొలగించారు. ఇవి కూడ ప్రస్తుత ఎంఐజి లేఅవుట్ సమీపంలోనే ఉన్నట్లు సమాచారం. అయితే వెబ్‌ల్యాండ్ నుంచి తొలగించిన జాబితా కాని, రికార్డులు కాని రాజంపేట తహశిల్దారు కార్యాలయంలో లేకుండా అదృశ్యం చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుత ఎంఐజి లేవుట్ సరిహద్దులోనే ముఖ్యనేత సన్నిహితుడికి బినామి పేర్లతో మామిడి తోట ఉంది. అటుపక్కనే అసైన్డ్ భూములు కొంతమేరకు ముఖ్యనేత

ఎంఐజి లేవుట్ ఏర్పాటు చేయనున్న స్థలం ఇదే

(మిగతా IIవ పేజీలో)

జీవీఎస్‌సీఎస్ లెజెండ్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు

వాల్మీకిపురం, డిసెంబరు 23 ప్రభాతవార్తః

స్థానిక జీవీఎస్సీఎస్ క్రికెట్ క్రీడా మైదానంలో జీవీఎస్సీఎస్ లెజెండ్ ప్రీమియర్‌లీగ్ క్రికెట్ పోటీలు శుక్రవారం ఉదయం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి స్థానిక సీఐ సురేష్, సీనియర్ క్రికెట్ క్రీడాకారులు నూర్‌బాబు ముఖ్య అతిథులుగా హాజరై క్రికెట్ పోటీ లను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. 35 సంవత్సరాలు పైబడిన క్రీడాకారులే ఈసీజన్-1 క్రికెట్ పోటీల్లో పాల్గొన్నారు. అన్నమయ్య జిల్లా, అనంతపురం జిల్లాలకు సంబంధించిన కదిరి, మదనపల్లె, వాల్మీకిపురం, క్రికెట్ జట్లు ఈపోటీల్లో తలపడుతున్నాయి. టోర్నమెంటు మూడు రోజులు పాటు జరుగునని కోచ్ సునీల్ కుమార్ తెలిపారు. తొలిరోజు జీబీఎస్‌సీఎస్ క్రికెట్ జట్టు, మూన్‌స్టార్ క్రికెట జట్లు తలపడ్డాయి. కార్యక్రమంలో సీనియర్ క్రికెట్ క్రీడా కారులు శ్రీధర్, ఖాదర్‌బాబు, సునీల్, షాహిద్, భరత్ పాల్గొన్నారు.

క్యాలెండరు ఆవిష్కరణ

కేవి.పల్లె, డిసెంబరు 23 ప్రభాతవార్తః

నూతన సంవత్సరం 2023 నూతన సంవత్సరం క్యాలెండరును తిరు పతిలో శుక్రవారం రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భం గా వైకాపా నాయకులు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. కార్యక్రమలో జడ్పీటీససభ్యురాలు గజ్జల శతి, మండల యువజన నాయకులు గజ్జలశీనురెడ్డి, విద్యార్థిసంఘ నాయకలు సుంకర చక్రధర్ పాల్గొన్నారు.

జాతీయ సదస్సు బ్రోచర్ విడుదల

పీలేరు, డిసెంబరు 23 ప్రభాతవార్తః

సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో 2023 జనవరి 27, 28 తేదీలలో భారత స్వాతంత్ర్యోద్యమంలో తెలుగు పత్రికలు జర్నలిజం పాత్ర అనే అంశంపై జాతీయ సదస్సు జరగనుంది. ఇందుకు సంబంధించి బ్రోచర్‌ను కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ ఎం.సుధాకర్‌రెడ్డి అన్నమయ్య జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌తో కలిసి ఆవిష్కరించారు. కళాశాల తెలుగుశాఖ అధ్యాపకులు డాక్టర్ కె.శ్రీని వా సులురెడ్డి పంపిన సదస్సు ప్రతిపాదనలను భారత సాంఘిక శాస్త్రాల పరి శోధన మండలి న్యూఢిల్లీ వారు ఆమోదించి జాతీయ సదస్సును మంజూరు చేసినట్లు ఈసందర్భంగా ఆయన తెలియజేశారు. ప్రతిష్టాత్మకంగా జరగబోయే ఈ సదస్సు ను అధ్యాపకులు, పరిశోధకులు జర్నలిస్టులు, విద్యార్తులు కలిసి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కార్యక్రమంలో రైల్వేకోడూరు, మదనపల్లె, వాల్మీకిపురం, రాయచోటి ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాళ్లు సమ న్వయకర్త శ్రీనివాసులురెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ శివరామిరెడ్డి, అధ్యాపకులు భరణి నాథ్‌రెడ్డి, నారాయణస్వామి హరిప్రసాద్ పాల్గొన్నారు.

రైతులకు జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు

పీలేరు, డిసెంబరు 23 ప్రభాతవార్తః

రైతులందరికి జాతీయ రైతు దినో త్సవ శుభాకాంక్షలు తెలుపుతున్న అన్నమయ్య జిల్లా రైతు సంఘం ప్రధాన కార్య దర్శి వంగిమళ్ల రంగారెడ్డి శుక్రవారం కలకడ మండలంలోని జువారి ఫార్మహబ్ లిమిటెడ్ జైకిసాన్ జంక్షన్ ఫెర్టిలైజర్సు షాపు నందు జాతీయ రైతు దినోత్సవం జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర రైతు సంఘం సమితి సభ్యులు అన్న మయ్య జిల్లా రైతు ప్రధాన కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి ముఖ్యఅతిథిగా రావడం జరిగింది. ఈజాతీయ రైతు దినోత్సవం వేడుకలలో పాల్గొనడం నాకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన చెప్పడం జరిగింది. ఈదేఆశానిక రైతే రాజు అలాంటి రైతు దినోత్సవం జరుపుకోవడం అనేది రైతులందరూ ఆనందపడాల్సిన విషయం. రైతులు వాతావరణాన్ని అనుసరించి పంటలు పండిస్తారు కాబట్టి దాని తగ్గట్టుగా మీ యొక్క కంపెనీ వారు వాటికి సంబంధించిన ఎరువులు మందులు మరెన్నో పరికరాలను మీరు రైతులకు అందజేయాలన్నారు. జాతీయ రైతు దినోత్సవ వేడుకల్లో రైతులు పాల్గొన్నారు.

నారాయణ స్కూల్‌లో రైతు దినోత్సవ సంబరాలు

రాయచోటి టౌన్. డిసెంబర్ 23 ప్రభాతవార్త

రాయచోటిపట్టణం బోస్ నగర్‌లోని నారాయణ పాఠశాలలో శుక్రవారం రైతు దినోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ రైతు దినోత్సవ సంబరాలులో విద్యార్థిని విద్యార్థులు రైతు వేశాధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థిని విద్యార్థులను పంట పొలాల వద్దకు తీసుకెళ్లి రైతులు గురించి అవగాహన కల్పించారు. ఈ సందరబ ంగా ఏజిఎం బి.చెన్నకేశవరాజు మాట్లాడుతు రైతన్న దేశానికి వెన్నుముకలాంటివాడని తెలిపారు. భారతదేశ ఐదో ప్రధాని చౌదరి చరణ్ సింగ్ చేసిన పలు ఉద్యమాలు ఫలితంగా రైతులకు చాలా మంచి జరిగిందని ఆయన ఉద్యమాలు ఫలితంగా జమిందారి చట్టం రద్దయిందని దాని తర్వాత కౌలుదారి చట్టం అమల్లోకి వచ్చిందని, రైతులకు బ్యాంక్ రుణాలు అందించే విధానం మొదలయిందని తెలిపారు. 1987 మే 29న ఆయన కన్నుమూసిన తర్వాత ఆయన రైతులకు చేసిన సేవలను గుర్తించుకునేలా ఆయన జన్మదినం డిసెంబర్ 23న కిసాన్ దివస్‌గా జరుపుకోవాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయిం చిందని విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ డి.శంకర్‌రెడ్డి, ప్రిన్సిపల్ ఖాదర్ వలి, కోఆర్డినేటర్ జెరూస, వైస్ ప్రిన్సిపల్ సుగుణవేణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కషిచేయాలి: ఎమ్మెల్యే

కలకడ, డిసెంబరు 23 ప్రభాతవార్తః

పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పనిచేయాలని పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని స్తానిక శ్రీనివాస కాంప్లెక్సు ప్రాంగణంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసే పార్టీని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని ప్రతి గ్రామంలో కార్యకర్తలు తమవంతు కషిచేసి రాష్ట్ర సీఎం ప్రవేశపెట్టిన అభివద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నార. ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కుమారుని పెళ్లి వచ్చే నెల 27వ తేదీ జరుగనున్న తరుణంలో ప్రతి ఒక్కరికి తనే స్వయంగా వివాహ పత్రికల అందించి ఆహ్వాన పలికారు. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలన్న ఉద్దేశంలో పలు సంక్షేమ పథకాలు విద్యార్తులకు వసతిదీవెన తదితర పథకాలను అందజేశారు. పెన్షన్లు రూ.2750లకు పెంచి జనవరి నుంచి ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా భావించి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నవరత్నాలను ప్రవేశపెట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పథకాలు పెట్టిన ఘనత సీఎంకే దక్కుతుందన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమణకు కళ్లెం వేయండి

-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు గుజ్జల ఈశ్వరయ్య

గాలివీడు.డిసెంబర్ 23 ప్రభాతవార్త

ప్రభుత్వ భూములు ఆక్రమణకు కళ్లెం వేయాలని, అక్రమలేఔట్లను అరికట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా సిపిఐ కార్యదర్శి పిఎస్ నరసింహులతో కలిసి గాలివీడు మండలం గోరాన్ చెరువు గ్రామంలోని ఆక్రమిత ప్రభుత్వ భూములను, గుర్రాల మిట్ట వద్ద అక్రమ లేఔట్లను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ కోట్లు విలువచేసే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతుంటే కబ్జాదారులు ఇచ్చే మామూళ్లకు ఆశపడి వ్యవహరిస్తున్న అవినీతి విఆర్‌వోపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్య క్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మహేష్, సిపిఐ గిరిజన నాయకులు విశ్వనాథనాయక్, రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, మహిళా సమైఖ్య నాయకురాలు సుమిత్రమ్మ, యువజన విద్యార్థి నాయకులు జక్కల వెంకటేష్, సహాయకార్యదర్శి యాపరాళ్ల పుల్లయ్య, క్రిష్ణమూర్తి, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

బైజూస్ పాఠాలతో బంగారు భవిష్యత్తు

-డిఈవో రాఘవరెడ్డి

సంబేపల్లి.డిసెంబర్ 23 ప్రభాతవార్త

ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలో చదివే విద్యార్థులందరికి బైజూస్ పాఠాలతో బంగారు భవిష్యత్తు సమకూరుకున్నదని అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారి ఎద్దుల రాఘవరెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ నాణ్యమైన విద్యకోసం బైజూస్ పాఠాలతో కూడిన ట్యాబ్‌లను 8వ తరగతి విద్యార్తులకు వారికి బోధించే ఉపాధ్యాయులకు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ట్యాబ్‌ల ద్వారా క్లాస్ బయట కూడా ఒక రోజులో ఉన్న 24 గంటలు పాటు విద్యార్థులు సబ్జెక్టును నేర్చుకోవడానికి వీలు కలుగుతుందన్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన మరొక ముఖ్యఅతిథి డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఇంతవరకు కేవలం శ్రీమంతుల పిల్లలకే అందుబాటులో ఉన్న ఈ అవకాశాన్ని రాష్ట్రంలోని ప్రతి పేదింటి పిల్లలకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అంది స్తున్న కానుక ట్యాబ్‌ల పంపిణీ అన్నారు. అనంతరం స్థానిక వైసిపి నాయకులు ప్రతాప్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి శ్యామల, సర ్పంచ్ అంచల రామచంద్ర, పాఠశాల విద్యాకమిటి చైర్మన్ బుజ్జిరెడ్డి, మాజీ చైర్మన్ వాసుదేవరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి, నాయకులు రమేష్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణ దానం

బద్వేలు అర్బన్, డిసెంబరు 23 ప్రభాతవార్త :

బద్వేలు పట్టణంలో గత కొంత కాలంగా బ్లడ్ డోనర్స్ గ్రూప్ అడ్మిన్స్ వల్లంకొండు వెంకట రాఘవేంద్ర, పోకల నాగేశ్వర్‌రెడ్డితో పాటు పలువురు యువకులు ఎక్కడ రక్తం అత్యవసరమని తెలియ గానే వెంటనే సంబంధించిన గ్రూప్ రక్తాన్ని సేకరించి సకాలంలో రక్తదానం చేయడం వలన ఎంతో మంది ప్రాణాలను కాపాడిన వారుగా బ్లడ్ డోనర్స్ గ్రూప్ సభ్యులు నిలిచారు. శుక్రవారం బద్వేలు పట్టణంలోని సత్యదేవ్ హాస్పిటల్‌లో వెంకట రమణమ్మ అనే మహిళకు 'ఎ' పాజిటివ్ అత్యవసరమని బ్లడ్ డోనర్స్ గ్రూప్ సభ్యులకు సమాచారం ఇచ్చిన వెంటనే గ్రూప్ అడ్మిన్లు సమాచారాన్ని పలువురికి తెలియజేయగా స్పందించిన కనమర్లపూటి కళ్యాణ్ అనే సాఫ్ట్‌వేర్ ఎంప్లాయ్ తక్షణమే ఆపదలో ఉన్న మహిళకు రక్తదానం చేసి తన మానవత్వాన్ని చాటుకోవడం పట్ల పలువురు వారిని అభినందించారు. ప్రతి రోజూ అనేక చోట్ల రక రకాల కారణాలతో రోడ్డు ప్రమాదాలు కానీ, హాస్పిటల్‌లో గర్భిణీ మహిళలకు కానీ రక్తం అత్యవసరమని తెలియగానే తక్షణమే అవసరమైన రక్తాన్ని బద్వేలు బ్లడ్ డోనర్స్ గ్రూప్ సభ్యులు ఏర్పాటు చేయడం పట్ల పట్టణంలోని పలు హాస్పిటల్స్‌లోని డాక్టర్లు కూడా ఆ గ్రూప్ సభ్యులను అభినందించారు.

భద్రకాళి అమ్మవారికి విశేష పూజలు

చిట్వేలి, డిసెంబరు 23 ప్రభాతవార్త

చిట్వేలి మండల పరిధిలోని పాత చిట్వేలి గ్రామంలో వెలసిన భద్రకాళి సమేత ఎ వీరభద్రాస్వామి ఆలయంలో అమావాస్య పూజలు నిర్వహించారు. శుక్రవారం పైగా అమావాస్య కావడంతో స్వామి, అమ్మవార్లకు ఆలయ పూజారి మృత్యుంజయ అభిషేకం, కుంకుమార్చన, రాహుకాల పూజలు నిర్వహించి వివిధ రకాల పూలతో అలంకరించారు. మహిళలు, భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ పెద్దలు భక్తులకు తీర్థ ప్రసాదాలను ందించారు.

స్మశానాన్ని కబ్జా చేశారంటూ నిరసన

చిట్వేలి, డిసెంబరు 23 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలం కె.బుడుగుంటపలె ్ల గ్రామ సర్వేనంబరు 11 నందు రెండున్నర ఎకరా స్మశాన భూమిని అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి పుల్లంపేట వాస్వవ్యులకు అమ్మివేశారని బుడుగుంట పల్లె గ్రామస్థులు స్మశానం వద్ద శుక్రవారం దాదాపు 500 మందితో నిరసనను తెలియజేశారు. గతంలో ఈ భూమి బ్రాహ్మణులకు చెందినదిగా ఉండగా అప్పట్లో కొంతమంది అదే గ్రామానికి చెందిన ఒకవ్యక్తికి రాతపూర్వకంగా అమ్మివేయడంతో దానిని బ్రాహ్మణనులు తిరిగి వీలునామాను తీసుకొని అమ్మకాన్ని రద్దు చేశారని బ్రాహ్మణులు అనుకొన్నారు. అదేగ్రామానికి చెందిన ఒక వ్యక్తి దానిని పుల్లంపేట మండలానికి చెందిన ముగ్గురికి రిజిస్ట్రేషన్ చేయించారని ఈ విషయాన్ని ఇటీవల సర్వే చేసేందుకు రాగా గ్రామస్థులు పూర్తిస్థాయిలో అడ్డుకొన్నారనితెలిపారు. దీనిపై సంబంధిత రిజిస్ట్రేషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు న్యాయవిచారణ జరిపి స్మశానానికి కేటాయించిన భూమిని వదిలివేయాలని వారు కోరారు. దీనిపై పుల్లంపేటకు చెందిన ఇరువురు అటుగా హైవేరోడ్డు వస్తుండడంతో రహస్యంగా దీనికి అక్రమ రిజిస్ట్రేషన్ చేసినట్లు

ముస్లిం మైనారిటీలపై దాడులు అరికట్టాలి

– ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు చాంద్‌బాష

బద్వేలు రూరల్, డిసెంబరు 23 ప్రభాతవార్త :

రాష్ట్రంలో ముస్లిం మైనారిటీలపై దాడులను అరికట్టే విధంగా ప్రభుత్వాలు చొరవ చూపాలని ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు చాంద్‌బాష, పట్టణ అధ్యక్షులు ఎస్.ఏ.సత్తార్, ఉపాధ్యక్షులు ఖాదర్ బాష అన్నారు. ఈ సందర్భంగా జనవరిలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ గుంటూరు జిల్లా నరసరావుపేట పట్టణంలో ముస్లిం మైనారిటీ నాయకుడైన ఇబ్రహీంను కొంత మంది హత్య గావించడం అమానుషం అన్నారు. ఈ మధ్య కాలంలో ముస్లిం మైనారిటీలపై, దళితులపై దాడులు, హత్యలు ఎక్కువయ్యాయని, సమాజంలో ఉండే అన్ని వర్గాల వృత్తుల ద్వారా సమాజానికి ఉపయోగపడుతున్నటువంటి ముస్లీంలను వేరుగా చూస్తూ దాడులకు పాల్పడి హత్యలకు పాల్పడడం మానవత్వానికి మాయని మచ్చగా నిలుస్తుందని, మత సామరస్యాలను దెబ్బ తీస్తుందన్నారు. ముస్లీంలలో అభద్రతా భావం నెలకొంటుందని, సమాజంలో ఐక్యత దెబ్బతినే పరిస్థితులు వస్తాయని, అన్ని మతాల ప్రజలు కలిసి మెలిసి అన్నదమ్ముల్లా జీవించడానికి ఇటువంటి దారుణ సంఘటనలను ప్రభుత్వం వెంటనే నివారించేందుకై దుండగులకు కఠిన శిక్షలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ పట్టణ కార్యదర్శి అన్వర్ బాష, ఉపాధ్యక్షులు గౌస్ బాష, మహమ్మద్ అలీ, డివిజన్ కార్యదర్శి ఎస్.కె.మస్తాన్, ఎస్.ఏ.రహీం, హుస్సేన్ పీరా, మస్తానయ్య, కరిముల్లా, మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధన సమితి ఛైర్మెన్ గురుమూర్తి, అహమ్మద్ అలీ, ఖాజా గౌస్, మౌలాలి, నాగూర్ బాష, కరిముల్లా, రహీం పాల్గొన్నారు.

స్టూడియోల ఐక్యత వర్ధిల్లాలి

బద్వేలు రూరల్, డిసెంబరు 23 ప్రభాతవార్త :

రోజు రోజుకూ పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరల దృష్ట్యా బద్వేలు పట్టణంలో ఫోటో స్టూడియోస్ అండ్ వీడియోగ్రఫీ యూనియన్ ఆధ్వర్యంలో వీడియో షూటర్లకు, ఫోటో షూటర్లకు రేట్లు పెంచడంతో పాటు, సమస్యల పరిష్కారానికి, ఐడి కార్డుల విషయమై, ఇన్సూరెన్స్ విషయాలపై స్థానిక ఫోటో స్టూడియో యూనియన్ కార్యాలయంలో సానుకూలంగా చర్చించి సమస్యల పరిష్కారానికి త్వరితగతిన వచ్చే సమస్యలపై వచ్చే సంవత్సరం మొదటి రోజు నుండే స్టూడియో రేట్లు, ఫోటో, వీడియో షూటర్ల రేట్లు అమలులోకి తేనున్నట్లు గౌరవ సలహాదారుల సలహా మేరకు అమలు చేస్తామని ఫోటో స్టూడియో యూనియన్ ప్రెసిడెంట్ రాజారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న ధరల దృష్ట్యా పెళ్ళిళ్లకు, బర్త్ డే ఫంక్షన్‌లు, నిశ్చితార్థానికి సంబంధించి రేట్లను పెంచేందుకు స్టూడియో యూనియన్ ఒక నిర్ణయం తీసుకుందని, స్టూడియోస్ ఐక్యత వర్ధిల్లాలని, కలిసికట్టుగా ఉంటే అనుకున్నవన్నీ సాధించగలమని, సమస్యల పరిష్కారం త్వరితగతిన పరిష్కరిస్తామని, ముఖ్యంగా ఐడి కార్డుల సమస్యపై లేవనెత్తిన షూటర్లకు త్వరలోనే అందించే విధంగా పోలీసు అధికారులతో మాట్లాడి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో గౌరవ సలహాదారులు రాము, వాసు, హర్ష బాబు, స్వామి, వైస్ ప్రెసిడెంట్ రాజేంద్ర, సెక్రటరీ నాగేంద్ర, వైస్ సెక్రటరీలు జోషి, బాలకృష్ణ, ట్రెజరర్ వైష్ణవి స్టూడియో రమణ, సురేష్, అనిల్, రాజుతో పాటు పలువురు ఫోటో స్టూడియో యజమానులు, ఫోటో, వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

నందలూరు, డిసెంబరు 23 ప్రభాతవార్త

గ్రామాల అభివృద్ధి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు జంగంశెట్టి సుబ్బయ్య, మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి పసుపులేటి ప్రవీణ్, టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ అన్నారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్‌రాయులు సూచనమేరకు ఇదేమికర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నాగిరెడ్డిపల్లె పంచాయతిలో టిడిపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి రైతు దినోత్సవం జరుపుకునే నైతికహక్కు లేదని, రాష్ట్రంలో రైతులకు కనీస గిట్టుబాటు ధర, సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, డ్రిప్ ఇరిగేషన్‌ను పూర్తిగా రద్దు చేసి రైతుల ద్రోహిగా జగన్ మిగిలిపోయారన్నారు. కార్యక్రమంలో బిసిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటి సుబ్బరాయుడు, మండల ప్రధానకార్యదర్శి గొబ్బిళ్ల సుబ్బరాయుడు, నాగిరెడ్డిపల్లె గ్రామ అధ్యక్షుడు గంధం గంగాధర్, నందలూరు సర్పంచ్ మోడపోతల రాము, ఎస్‌సి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జ్యోతి, శివ, మండల ఉపాధ్యక్షుడు చామంచి పెంచలయ్య, శంకర్, కాశిగారి పెంచలయ్య, నరేష్, బుర్రా సుబ్బ రాయుడు, మునిస్వామి, శ్రీనివాసులు, రాజా పాల్గొన్నారు.

చుట్టూ వారే...!!

(మొదటి పేజీ తరువాయి)

అనుచరులు కడపకు చెందిన మరొక నేతకు విక్రయించినట్లు సమాచారం. అంతేగాకుండా ఎంఐజి లేవుట్ పరిసర సర్వేనంబర్లు అయిన 1170, 1263, 1222, 1169, 1215, 1217, 1257, 1046, 1100, 1105, 1152 సర్వేనంబర్లలో నేతలకు చెందిన భూములే ఉన్నాయి. అసలు సిఎంఒ ఆదేశాలతో కడప జిల్లా కలెక్టర్ విచారణ తర్వాత ఆన్‌లైన్ చేసిన భూముల వివరాలు బయటపడితే మరిన్ని అక్రమాలు వెలుగుచూసే అవకాశం ఉంది. కొసమెరుపు ఏమిటంటే ప్రస్తుత ఎంఐజి లేవుట్ సర్వేనంబరు 1271లో కూడ కొంతమంది పేరుతో ఆన్‌లైన్ చేసి తొలగించినట్లు సమాచారం. అంతేగాకుండా ఇరువురు నేతలు ఈ భూమిని దండుకొనేందుకు పోటీలు పడ్డారు. ఒకరైతే లేవుట్ వేసేందుకు రాళ్లు కూడ పాతారు. ఇప్పటికీ బ్లూకరల్ రాళ్లు ఎంఐజి లేఅవుట్‌ను పరిశీలిస్తే కనిపిస్తాయి. దీంతో అప్పటి తహశిల్దారు ఎక్కడ సమస్య తనకు చుట్టుకుందోనన్న భయంతో గుట్టుచప్పుడు కాకుండా ఇది ప్రభుత్వ స్థలం అంటూ బోర్డు నాటారు. ఇప్పటికి ఆ బోర్డు ఎంఐజి లేవుట్‌లో కనిపిస్తోంది. ఇదీ అసలు రహస్యం. గత కొంతకాలంగా ఈ ఎంఐజి లేవుట్ సర్వేనంబరు వెబ్‌ల్యాండ్‌లో కనిపించకుండా పోవడం విశేషం.

సిఎంను కలిసిన మేడా, ఆకేపాటి

3 రోజుల జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిలు కలిశారు. కడప విమానాశ్రయంలో వీరు సిఎంను కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొద్దిసేపు సిఎంతో మాట్లాడినట్లు సమాచారం.

నారాయణ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

బద్వేలు రూరల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త :

బద్వేలులోని స్థానిక తెలుగు గంగ కాలనీలో ఉన్న నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలలో ముఖ్య అతిథిగా విచ్చేసిన శాంత కుమారి విద్యార్థులను ఉద్దేశించి క్రిస్మస్ పండుగ విశిష్టతను తెలిపారు. పాఠశాల ఎజిఎం రామమోహన్ రెడ్డి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు ఎంతో పవిత్రంగా జరుపుకునే పండుగ అని కొనియాడారు. ప్రిన్సి పల్ కిశోర్ యేసు క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవ సోదరులు ప్రార్థనలు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎజియం రామమోహన్ రెడ్డి, ప్రిన్సిపల్ కిశోర్, ఈచామ్స్ కో ఆర్డినేటర్ ఇందిర, అకడమిక్ డీన్ శ్రీకాంత్ రెడ్డి, వైస్ ప్రిన్సి పల్ రఘురామిరెడ్డి, పావని, రాధ, లలిత, ఎ.ఓ. కేశవ రెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వర్గీకరణ కోసం కేంద్ర ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుంటాం

-ఎంఎస్పీ నాయకులు రామాంజులు డిమాండ్

రాయచోటి. డిసెంబర్ 23 ప్రభాతవార్త

మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ కోసం రెండు తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న పోరాట కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ఎమ్మార్పిఎస్ జాతీయ నాయకుడు ఎస్ రామాంజనేయులు ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయముట్టడించారు. ఎంఆర్‌పిఎస్ జాతీయ నాయకుడు ఎస్.రామాంజనేయులు, జిల్లా కన్వీనర్ బి.మనోహర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి రాయచోటి, మదనపల్లి, తంబళ్లపల్లి, పీలేరు. నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించడమైనది, ఈ సదర్భంగా వారు మాట్లాడుతు పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి కేంద్ర ప్రభుత్వం మాదిగలకిచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. జస్టిస్ ఉషామెహ్రా కమీషన్‌తో పాటు రామచంద్రరాజు కమీషన్ నివేదికలను పార్లమెంట్‌లో పెట్టి ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి ఎస్సీల లోని 59 కులాలకు జనాభాదామాషాన రిజర్వేషన్ ఫలాలు అందేలుగున సమన్యాయం చేయాలని లేని పరిస్థితులలో జరగబోవు ఎన్నికలలో మాదిగల సత్తా ఏంటో చూపించి బీజేపి పార్టీని భూస్థాపితం చేసే వరకు ఉద్యమాలు ఆపమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి నాయకులు పాల్గొన్నారు.

5వేల పశువులకు ముద్ద చర్మ టీకాలు

రామాపురం.డిసెంబర్ 23 ప్రభాతవార్త

అనాథ పిల్లలకు చేయూత

పెద్దమండ్యం డిసెంబర్ 23 ప్రభాతవార్త

అనాథ పిల్లలకు మానవత్వంతో చేయూత నందించడం వారి మంచి తనానికి నిద ర్శనమని ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ రామాంజులు నాయక్ అన్నారు. శుక్రవారం ఫోర్టుసమస్థ డైరెక్టర్ లలితమ్మ, మదనపల్లె హోప్‌హాస్టల్ పూర్వవిద్యార్థులు కలసి పెద్దమండ్యం మండలం వడ్డిపల్లెకు చెందిన నల్లేరు రేణుకా, ప్రసాద్‌కు క్రిస్‌మస్ పండుగ సందర్భంగా రూ.5వేల విలువైన నిత్యా వసర వస్తువులు బట్టలు, దుప్పట్లు, సాపలు, శ్యానిటరీ నాప్‌కిన్స్, స్వెటర్లు, ప్రిన్సిపల్ చేతులు మీదుగా అందించి వారి ధాతృత్వంను చాటుకున్నారు. కార్యక్రమంలో పోర్టుసిబ్బంది ఆవులనరశింహులు, మండ్యం నరసింహులు, రమణ, రెడ్డెమ్మ, భువనేశ్వరి, అనిత పాల్గొన్నారు.

బాల్యవివాహాలను అరికట్టండి

పెద్దమండ్యం డిసెంబర్ 23 ప్రభాతవార్త

బాల్యవివాహాలను అరికట్టి సమాజాభివృద్ధికి పాటుపడాలని బాలల హక్కుల ఐక్య వేదిక సిబ్బంది శుక్రవారం పెద్దమండ్యం ఎంపిడివోకు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 25సంవత్సరాలుగా బాలల హక్కులపైనా, ఆడపిల్లల సంరక్షణ, లింగవివక్షత, విద్య ప్రాముఖ్యత, బాల్య వివాహాలపైనా పని చేస్తున్నామని అన్నారు. బాల్యవివాహాను అరికట్టాలంటే గ్రామ పంచాయితీ పరిధిలో జరిగే వివాహాల నమోదుకార్యక్రమంను గ్రామ సచివాలయాల్లో నమోదు అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో బాల్యవాహాలను రూపుమాపడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో పెద్దన్న, పివిరమణ, భువనేశ్వరి, అనితా పాల్గొన్నారు.

మళ్లీ కరోనా భయం

మాస్కులు ధరించాలంటూ కేంద్రం సూచనలు

మదనపల్లె, డిసెంబర్ 23 ప్రభాతవార్త :

కరోనా వైరస్ ఇక లేదని ప్రశాంతంగా ఉంటున్న ప్రజలకు మళ్ళీ కరనా భయం పట్టుకొంది. చైనా, అమెరికా లాంటి దేశాల్లో కరోనా విభృంజిస్తొందని వార్తలు తెలుస్తున్నాయి. దీంతో మాస్కులకు అత్యంత డిమాండ్ ఏర్పడనున్నది. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీకూడా పార్లమెంటులో మాస్కును ధరించి మాట్లాడారు. జనసందోహంలోకి వెళ్ళే ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించాలని కేంద్ర ప్రభుత్వం సూచించడం జరిగింది. గతంలో కరోనా వైరస్‌తో ఎంతో మంది వృత్యువాతపడ్డ విషయం తెలిసిందే. మళ్ళీ కరోనా వైరస్ ప్రదలు తోందంటూ వస్తున్న ప్రచారాలపై సామాన్య ప్రజలు బెబ్బెలెత్తుతున్నారు. అసలే క్రిస్మస్, న్యూఇయర్, సంక్రాంతి పండుగలు వస్తుండడంతో ప్రజలు గుంపుగూడే అవకాశం ఎక్కువగా ఉంది. ముంచుకొస్తున్న కోత్త వేరియంట్‌తో వైద్యశాఖ మొత్తం ఆందోళన చెందుతోంది. కేంద్రం సూచించిన విధంగా ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించి కరోనా కట్టడికి చర్యలు తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజా

మదనపల్లె, డిసెంబర్ 23 ప్రభాతవార్త:

క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం ఏర్పడుతుందని మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ మైదానంలో స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చిత్తూరు జిల్లా సెలక్షన్ అండర్-14 పుట్‌బాల్, అండర్-17 బాల్‌బ్యాట్‌మెంటన్ ఎంపికలు జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి మున్సిపల్ ఛైర్‌పర్సన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. బాల్‌బ్యాట్‌మెంటన్, పుట్‌బాల్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనపరచి రాష్ట్ర, కేంద్ర స్థాయిలో రాణించాలన్నారు. మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలోని వివిధ ప్రభుత్వ జిల్లా పరిషత్‌కుచెందిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. విద్యార్థి దశలోని క్రీడలు పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు.

రైతులను దగా చేస్తున్న వైకాపా ప్రభుత్వం

టిడిపి నాయకులు జయరామ్‌నాయుడు

మదనపల్లె, డిసెంబర్ 23 ప్రభాతవార్త:

రైతులను అన్ని విధాలుగా వైకాపా ప్రభుత్వం దగా చేస్తొందని తెలుగుదేశం పార్టీ మదనపల్లె నియోజకవర్గ నాయకులు శ్రీరామనేని జయరామ్‌నాయుడు తెలిపారు. శుక్రవారం ఆర్‌బికే రైతు బరోసా కేంద్రాల వద్ద రైతు దినోత్సవంను పురష్కరించుకొని టిడిపి కార్యకర్తలు, రైతులతో కలసి ఆయన నిరసన కార్య క్రమం చేపట్టారు. ప్రభుత్వం చేపడుతున్న రైతు వ్యతిరేక విధానాలను నశించా లని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలతో అన్నదాతలు కష్టాలు రెట్టింపు అవుతున్నాయన్నారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతులకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. సబ్సిడీపై యంత్రాలు, బింధు, తుంపర్ల సేధ్యానికి పరికరాలను పంపిణీ చేశారన్నారు. రైతులకు అన్ని విధాల న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు, రైతులు పాల్గొన్నారు.

సహాయంలో సాటిలేదు...కలికిరి మైనార్టీ జేఏసి సభ్యులు

కలికిరి, డిసెంబర్ 23 ప్రభాతవార్త:

ఆపద ఉంటే ఆదుకొంటారు..అవసరమైతే సాయం చేస్తారు...ఆరోగ్యపరంగా సమస్యలు ఎదురైతే మేమున్నామంటూ ముందుకువస్తారు. ఎంతో మంది ఆపన్నలను ఆదుకొన్నారు. కలికిరి మండల మైనార్టీ జేఏసి అధ్యక్షులు ఎస్.హనీఫ్. వాల్మీకిపురానికి చెందిన శ్రీని వాసులుకు కొద్దిరోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు తీవ్రంగా గాయ పడింది. ఆరోగ్యశ్రీలో చికిత్సలు చేయించు కొన్నప్పటికి నయం కాక చికిత్సలు చేయించుకునేందుకు ఆర్థిక ఇబ్బందులుపడుతున్నాడు. సమాచారం తెలుసు కొన్న మండల మైనార్టీ జేఏసి అధ్యక్షులు, రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్.హనీఫ్ తన సభ్యులతో కలసి వాల్మీకిపురంకు వెళ్లి బాధితుడు శ్రీనివాసులకు మండల మైనార్టీ జేఏసి తరపున రూ.27వేలు ఆర్థిక సాయం అందించి తన దాతృత్వం చూపారు. శ్రీనివాసులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

రామసముద్రం పోలీస్‌స్టేషన్‌లో కొండ్రెడ్డి : స్వల్ప ఉద్రిక్తత

రామసముద్రం, డిసెంబర్ 23 ప్రభాతవార్త:

రామసముద్రం పోలీస్‌స్టేషన్‌కు తంబళ్ళపల్లె టిడిపి నేత కొండ్రెడ్డిని డిఎస్‌పి కేశప్ప, సిఐ శివాంజనేయులు తరలించారు. తంబళ్లపల్లె నియోజకవర్గం కురబల కోట మండలంలో శుక్రవారం ఉదయం టిడిపి నాయకులు కొండ్రెడ్డి, అతని అనుచరులపై వైసిపి మూకలు దాడి చేయడంతో పోలీసులు కొండ్రెడ్డి, అతని అనుచరులను అదుపులోకి తీసుకొని రామసముద్రం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకొన్న టిడిపి నాయకులు, రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, టిడిపి బిసిసెల్ పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షులు సురేంద్రయాదవ్, కొండ్రెడ్డి భార్య జడ్పిటిసి గీత, కొండ్రెడ్డి అనుచరులు, అభిమానులు రామసముద్రం పోలీస్ స్టేషన్‌కు చేరుకొన్నారు. విషయం తెలుసుకొన్న స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు పోలీస్‌స్టేషన్‌కు చేరుకోవడంతో కొంత ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఏ సమయానికి ఏం జరుగుతుందోనని స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

రుణాల రికవరిపై స్పెషల్ డ్రైవ్

కలికిరి, డిసెంబర్ 23 ప్రభాతవార్త:

డ్వాక్రా గ్రూపుసభ్యులు తీసుకొన్న రుణలను సకాలంలో సభ్యులు తిరిగి చెల్లిం చకపోవడంతో శుక్రవారం కలికిరి మండల ఏపిఎం దేవసేన, సిసి చంద్ర కళ గుండ్లూరు పంచాయితీలో రుణాల రికవరీ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రుణాలు తీసుకొన్న సభ్యుల ఇంటికి వెళ్ళి రుణాలు తీర్చాలని, చెల్లిస్తే వెంటనే రుణాలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలుపుతూ రుణాలు రికవరీ చేశారు. బ్యాంకుల నుంచి తీసుకొన్న రుణాలను సకాలంలో వాయిదా పద్ధతిలో సభ్యులు చెల్లించానలి గ్రూపుసభ్యులకు ఏపిఎం సూచించారు. కార్యక్రమంలో సిసి చంద్రకళ, సంఘమిత్ర సభ్యులు పాల్గొన్నారు.

ఎంపి నిధులతో మంచినీటి సమస్య పరిష్కారం

కలికిరి, డిసెంబర్ 23 ప్రభాతవార్త:

మండలంలోని మునోళ్ళపల్లె పంచాయతీ ఎంపిటిసి పరిధిలో దూదేకులపల్లెలో రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి నిధు లతో గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారమైంది. దూదేకులపల్లెలో మంచినీటి సమస్య పరిష్కరించాలని ఎంపిటిసి సాహీరా, కలికిరి మండల ఎంపిపి వేంపల్లి నూర్జాహాన్‌కు విన్నవించడం జరిగింది. దీంతో ఎంపిపి వైసిపి మైనార్టీ యువ నాయకులు బావాజిలు ఎంపి దృష్టికి తీసుకెళ్ళడంతో ఎంపి వెంటనే నిధులు విడుదల చేశారు. శుక్రవారం గ్రామంలో బోరు వేయడంతో మంచినీటిసమస్య పరిష్కారం అయ్యింది. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఇనాముల్లా, మెహిద్దిన్, వేంపల్లి ఫయాజ్‌లు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే జనసేన ప్రధాన అజెండా

మదనపల్లెక్రైం, డిసెంబర్ 23 ప్రభాతవార్త:

రైతు చిరునవ్వుతోఉన్న రోజే నిజమైన పండగ అంటూ జనసేన పార్టీ రాయలదక్షణ కొస్తా సమన్వయ కర్త రాష్ట్ర పైనాన్స్ కమిటి సభ్యులు డాక్టర్ మైఫోర్స్ మహేష్ రైతు దినోత్సవం పురష్కరించుకొని నిమ్మనపల్లె మండలంలో జనసేన పార్టీ నాయకులు ఆధ్వర్యంలో కైతులతో కలసి వ్యవసాయ భూములను సందర్శించారు. రైతులతో పాటు సహపంతి భోజనాలు రైతులతో వ్యవసాయ క్షేత్రంలో భోజనాలు ఏర్పాటు చేశారు. రైతు లకు వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఏ విధంగా రుణమాఫీ చేశారో. సిఎం జగన్ మోహన్‌రెడ్డి కూడా చేయాలని సూచించారు. రైతులకు సబ్సిడిపై డ్రిప్ ఇరిగేషన్ కోసం ఇస్తున్న విధంగానే ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రామచంద్రారెడ్డి, నరసింహారెడ్డి, ఆర్‌జె.వెంకటేష్, శ్రీనివాస్‌రెడ్డి, జనసేన నాయకులు, రామ్మూర్తి, ఆంజనేయులు, గంగాదర్, శ్రీనాథ్, మల్లిక, శోభ, రమణారెడ్డి, మనోజ్, విద్యార్థి నాయకులు నాగేంద్ర, మణి పాల్గొన్నారు.

నాపై తప్పుడు కేసు పెట్టారు : శేషాద్రి

మదనపల్లెక్రైం, డిసెంబర్ 23 ప్రభాతవార్త:

వ్యాపారంలో, రాజకీయంలో నా వ్యక్తిగత ఎదుగుదలను చూసి ఓర్వలేని కొంత మంది నాపై అనవసరంగా తప్పు డు కేసు పెట్టారని పుంగనూరు శేషు ఆవేదన వ్యక్తం చేశాడు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రియల్ ఏస్టేట్ రంగంలో అనేక ఆర్థిక లావాదేవీలు ఉన్నాయి. కానీ ఎవరినీ మోసం చేయ లేదని శేషు స్పష్టం చేశారు. నాపైకేసు పెట్టిన జయనారాయణ తానుచూపించిన స్థలానికి టోకెన్లు ఇవ్వడం వాస్తమమే అన్నారు. జనవరిలో స్థలానికి అగ్రిమెంట్ చేసుకుంటామని చెప్పడం జరిగిందన్నారు. శుక్రవారం వారిద్దరూ స్టేషన్‌కు వెళ్ళి తనపై తప్పుడు కేసు పెట్టడం ఆశ్చర్యంగా ఉందన్నారు. తాను కొంతకాలంగా వైఎస ఆర్ సిపిపార్టీలో కొనసాగుతున్నానని అదే పార్టీలో ఉన్న కొందరు తనపై తప్పుడు కేసులు పెట్టించారని ఆరోపించాడు.

నాభర్తకు హాని జరిగితే ఎమ్మెల్యే, ప్రభుత్వానిదే బాధ్యత

కొండ్రెడ్డి భార్య, జడ్పిటిసి గీత ఆరోపణ

మదనపల్లెక్రైం, డిసెంబర్ 23 ప్రభాతవార్త:

నా భర్తకు ఎదైనా ప్రాణహాని జరిగితే అందుకు తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, వైసిపి ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని టిడిపి నేత కొండ్రెడ్డి భార్య తంబళ్ళపల్లె జడ్పి టిసి గీత ఆరోపించారు. శుక్రవారం టిడిపి నాయకులతో కలసి డిఎస్‌పి కార్యాలయానికి చేరుకొని నిరసన వ్యక్తం చేశారు. కోటకొండలో గురువారం నిర్వహించిన ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే శంకర్‌యాదవ్ హాజరయ్యారు. కార్యక్రమాన్ని వైసిపి నాయకులు అడ్డుకోవడం, వారిపై దాడికి దిగడం జరిగింది. ఈ ఘటనలో టిడిపి కార్యకర్త మధుకర్ తీవ్రంగా గాయ పడ్డా రు. శుక్రవారం బాధితున్ని పరామర్శించడానికి నియోజకర్గ టిడిపి నేత కొండ్రెడ్డి తన కార్యకర్తలతో కలసి కొంగా వారిపల్లెకు వెళ్ళారు. ఈ విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే అనుచరులు, వైసిపి శ్రేణులు భారీ సంఖ్యలో అక్కడికి చేరుకొని టిడిపి నేత కొండ్రెడ్డితో గొడవపడి మూకుమ్మడి దాడిచేసి హత్యాయత్నానికి పాల్పడ్డారు. పోలీసులు కొండ్రెడ్డిని అరెస్టు చేసి మదనపల్లెకు తీసుకు వచ్చారు. కొండ్రెడ్డిని తీసుకెళ్ళిన విషయాన్ని గోప్యంగా ఉంచడంతో కొండ్రెడ్డి భార్య గీతకు అనుమానం వచ్చింది. తన భర్తకు ఏదో హాని తలపెడుతున్నారని గ్రహించి టిడిపి నాయకులతో డిఎస్‌పి కార్యాలయంకు చేరుకొని నిరసన వ్యక్తం చేశారు. తక్షణం కొండ్రెడ్డిని విడుదల చేయాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు.

శ్యాంప్రసాద్‌రెడ్డి విజయం ఖాయం

తంబల్లపల్లె, డిసెంబరు 23, ప్రభాతవార్త:

ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యాంప్రసాద్‌రెడ్డి ఘన విజయం ఖాయమని తంబళ్లపల్లె మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మండలంలో తన అనుచరులతో సుడిగాలి పర్యటన చేసి తంబల్లపల్లె నియోజకవర్గం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి అభివృద్ధిలో రాష్ట్రంలోనే ప్రత్యేక స్థానం సంపాదించారని ఆయన ప్రతిభతో ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యాంప్రసాద్‌రెడ్డిని గెలిపించడానికి మండలంలోని వైకాపా నాయకులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వాటర్‌షెడ్ ఛైర్మన్లు నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన గెలుపునకు తిరుగు లేదని స్పష్టం చేశారు. ఆయన వెంట కన్నెమడుగు ఎంపీటీసీ మహేష్, వాటర్ షెడ్ ఛైర్మన్ లక్ష్మిరెడ్డి, వాటర్‌షెడ్ సెక్రటరీ శంకర్‌రెడ్డి, హైస్కూల్ కమిటీ ఛైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, సోషల్ మీడియా మధుకర్‌రెడ్డి, యూత్ కల్యాణ్‌లు పాల్గొన్నారు.

తీవ్ర జ్వరంతో బాధపడుతూ విద్యార్థి మృతి

వాల్మీకిపురం, డిసెంబరు 23 ప్రభాతవార్తః

మండలంలోని కూరపర్తికి చెందిన రవికుమార్ కుమారుడు కుర్రా ధీరజ్(11) పుంగనూరు నియోజక వర్గం చౌడేపల్లె విజయవాణి విద్యాలయంలో 7వ తరగతి చదువుతున్నాడు. వారం రోజుల క్రితం ధీరజ్‌కు జ్వరం రావడంతో పాఠశాల యాజమాన్యం కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. దీంతో కుటుంబ సభ్యులు ధీరజ్‌ను తీసుకుని వారం రోజులుగా పుంగనూరు, మదన పల్లె, వాల్మీకిపురం ప్రాంతాల్లోని వివిధ ఆసుప త్రులలో చికిత్స చేయంచగా ఎంతకీ జ్వరం తగ్గక పోగా తీవ్ర జ్వరం రావడంతో ధీరజ్ పరిస్థితి విషమిం చడంతో మెరుగైన వైద్యం కోసం గురువారం తిరుపతి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమద్యంలో మృతి చెందాడు. ధీరజ్ మరణవార్త విని తల్లిదండ్రులు గ్రామస్తులు కన్నీరు మున్నీరైయ్యారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

కడప ఏడురోడ్లు, డిసెంబరు 23, ప్రభాతవార్త:

కడప నగరంలోని అగాడివీధిలో ఉర్దూ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో జేకే జనం కోసం యూత్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో సెవెన్ వైరస్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డా.నవీన్‌బాషా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈబీ వైరస్ తొంద రగా వ్యాప్తి చెందుతుందని ముఖానికి మాస్క్ ధరించాలని, శానిటైజర్ ఉపయోగించాలని పాఠశాల శుభ్రంగా ఉంచుకోవాలని ఎవరికైనా జలుబు, దగ్గు, జ్వరం వచ్చి ఉంటే తక్షణమే డాక్టర్లను సంప్రదించాలని తెలిపారు. జేకే జనం కోసం యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు లయన్ పఠాన్ ఖాదర్‌బాషా మాట్లా డుతూ ఈ వైరస్‌కు భయపడకుండా వైరస్‌కు సంబంధించిన నియమాలు పాటిస్తే వైరస్ మన దరి చేరదన్నారు. మాస్కులు కావాలంటే మనం ఉచితంగా ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో మను పాలిటెక్నిక్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ సికిందర్ హుసేన్, గోల్డ్, రఫీ, ప్రధానో పాధ్యాయుడు ఆసీఫ్ పాల్గొన్నారు.

ముందస్తు క్రిస్మస్ వేడుకలు

కడప కార్పొరేషన్, డిసెంబరు 23, ప్రభాతవార్త:

శుక్రవారం కడప నగరంలోని సీఎస్ఐ హైస్కూల్లో విశ్రాంతి సబ్ ట్రెజరీ ఆఫీసర్ బి.నెల్సన్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేశారు. కార్యక్రమానికి డీఈవో దేవరాజ్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. క్రిస్మస్ పండగ విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో సీఎస్ఐ హెడ్ మిస్ సుదేవి సుహావాణి, సోషల్ వర్కర్ కళానిధి, ఎం.పృథ్వీరాజ్, సుధీర్, పీవీ సురేష్ కుమార్, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లించని సంస్థలపై చర్యలు తీసుకోవాలి

కడప కార్పొరేషన్, డిసెంబరు 23, ప్రభాతవార్త:

జిల్లా వ్యాప్తంగా ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లించని సంస్థలపై చర్యలు తీసు కోవాలని ఆల్ ఇండియా అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య పేర్కొన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ ఈఎస్ఐ, పీఎఫ్ ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్ల కార్మికులకు అన్యాయం జరుగుతుందన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లించని సంస్థలు, కాంట్రాక్టర్ల ఆఫీసులపై అధికారులు తనిఖీలు చేపట్టలేదని ఆరోపించారు. యాజమాన్యాలు ఇచ్చే వివరాల ప్రకారం మాత్రమే ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లింపులు జరుగుతున్నాయన్నారు. వైద్య ఖర్చులు భరించలేని స్థితిలో కార్మికులు ఉన్నారు. ఇదే ఈఎస్ఐ ఉండుంటే మెరుగైన వైద్యం అందేదన్నారు. ఇప్పటికైనా అధికారులు సంప్రదించి కార్మికుల సంక్షేమం కోసం పని చేసి ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లించని సంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కమలాపురం ఏఐయూడబ్ల్యూఈసీ అధ్యక్షుడు జాదవ అశోక్‌రావు, ఉదయ్ పాల్గొన్నారు.

స్థలాలు ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 23, ప్రభాతవార్త

అమృతనగర్‌లో స్థలాలు ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం కార్యదర్శి సత్యనారాయణ ప్రొద్దుటూరు తాసిల్దార్ గారికి వినతి పత్రము ఇచ్చారు. అమృత నగర్ లో 2018 పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగింది అయితే అక్కడ కొందరు గ్రూపులుగా ఏర్పడి పేదవారి స్థలాలను కబ్జా చేసి లక్షల రూపా యలు డబ్బులు తీసుకొని అమాయకులకు కట్టబెడుతున్నారని దీని నివారించా లన్నారు. అక్కడ సొంత స్థలాలు కలిగిన వారిని రకరకాలుగా భయపెడుతు వారి స్థలాలను కబ్జా చేసి యదేచ్ఛగా అమ్ముకుంటున్నారని, సొంత స్థలాలు కలిగిన వారు కంప్లైంట్ ఇస్తే త్వరగా పరిష్కరించాలని కబ్జాదారులపై కఠినమైన చర్యలు తీసు కోవాలని అన్నారు. ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో కంటిన్యూగా ఆందోళన కొనసాగిస్తామని అవసరమైతే నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరిం చారు. బాధితురాలు కే లలితమ్మ తాసిల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

వ్యవసాయంలో నూతన పద్ధతులు పాటించాలి

దువ్వూరు, డిసెంబరు 23, ప్రభాతవార్త:

ప్రస్తుతం వ్యవసాయ రంగంలో రైతులు నూతన పద్ధతులు అవలంభించి అధిక దిగుబడులు సాధించాలని రాష్ట్ర వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా దువ్వూరులోని జైకిసాన్ ఎరువుల దుకాణంలో జాతీయ రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపాల్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ నుంచి అందించే నూతన వ్యవసాయ పద్ధతుల ద్వారా మంచిపంటలు వేసి అధిక రాబడి పొందాలన్నారు. రైతులు ఖరీఫ్, రబీ సీజన్‌లో ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా పంటలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ఆర్‌బీకేల ద్వారా వరి ధాన్యం కొనుగోలుకు ఏర్పాటు చేశామని రైతు భరోసా కేంద్రంలో గిట్టుబాటు ధరతో వరి ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అమర్ నాథ్‌రెడ్డి, సంస్థ ప్రతినిధులు శ్రీను, రాజశేఖర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నియామకం

దువ్వూరు, డిసెంబరు 23, ప్రభాతవార్త:

స్థానిక తహసీల్దారు కార్యాలయంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న బాల నారాయణ స్వామిని భూముల రీ సర్వే విభాగంలో డిప్యూటీ తహసీల్దారుగా నియమించారు. ఆయన దువ్వూరు తహసీల్దారు కార్యాలయంలోనే డిప్యూటీ తహసీల్దారు భూ సర్వే విభాగానికి నియమించారు. ఆయన స్థానం లో మైదుకూరులో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న జాన్సన్‌ను దువ్వూరు ఆర్‌ఐగా నియమించారు. ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు, రైతులకు రెవెన్యూ ద్వారా అందించే సేవలు సక్రమంగా అందిస్తామన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

కడప లీగల్, డిసెంబరు 23, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఉర్దూ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం కడప జిల్లా న్యాయ ఆసేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.కవిత న్యాయ విజ్ఞాన సదస్సు ఏనిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశంలో మైనార్టీ హక్కుల దినోత్సవం గురించి వివరించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జువైనల్ జస్టీస్ యాక్ట్, ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015 గురించి వివరించారు. పిల్లలతో పనులు చేయించడం చట్టరీత్యా నేరం, ఉచితంగా న్యాయ సహాయం గురించి తెలిపారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉర్దూ బాలుర హైస్కూల్ హెడ్మాస్టర్ పుష్పలత, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

మైనార్టీలపై దాడులను ఆపాలి

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 23, ప్రభాతవార్త

నరసరావుపేటలో షేక్ ఇబ్రహీం దారుణహత్యకు పాల్పడ్డ హంతకులను కఠినంగా శిక్షించాలని ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి షరీఫ్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు తాసిల్దార్ కార్యాలయంఎదుట శుక్రవారం నిరసన కార్యక్రమం చేశారు.

మాదకద్రవ్యాల వల్ల యువత చెడు దారి..

లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 23, ప్రభాతవార్త:

మాదకద్రవ్యాలు వాడడం వల్ల యువత చెడు దారి పడుతున్నారని వీటిని మానుకోవాలని ఎస్సై వినోద్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం అన్నమయ్య జిల్ల

విద్యా ప్రధాత బిజివేముల వీరారెడ్డి 22వ వర్ధంతి

బద్వేలు, డిసెంబరు 23 ప్రభాతవార్త :

అపర భగీరథుడిగా, విద్యా ప్రధాతగా పేరుగాంచిన గొప్ప నేత, నియోజకవర్గంలో పేరు చెప్పగానే గుర్తొచ్చే ఏకైక వ్యక్తి, మాజీ మంత్రి వర్యులు దివంగత బిజివేముల వీరారెడ్డి అని వారి కుమార్తె, మాజీ శాసన సభ్యురాలు విజయమ్మ, వారి మనుమడు, తెలుగుదేశం పార్టీ యువ నేత, ఎస్‌బివిఆర్ విద్యా సంస్థల కరస్పాండెంట్ రితీష్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ నెల 25వ తేదీన ఆదివారం వీరారెడ్డి 22వ వర్ధంతి కార్యక్రమాన్ని ఎస్‌బివిఆర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. పట్టణంలోని ఎన్నో విద్యా సంస్థలను నెలకొల్పి తన పేరును చిరస్మరణీయం చేసుకొని ముందుకు సాగారన్నారు. రైతాంగానికి వర ప్రసాదిని అయిన తెలుగు గంగ ప్రాజెక్టు కోసం వీరారెడ్డి కృషి చేశారన్నారు. సర్పంచ్ స్థాయి నుండి కేబినెట్ మంత్రి వరకు వివిధ హోదాలలో పని చేశారని, 2000 సంవత్సరంలో మరణించడం జరిగిందని, నేటికి 22 సంవత్సరాలు అయిన సందర్భంగా ఘనంగా నివాళి కార్యక్రమం చేపట్టనున్నామని తెలిపారు. ఉదయం 9-30 గంటలకు నాలుగు రోడ్ల కూడలిలో వీరారెడ్డి విగ్రహానికి నివాళులర్పించే కార్యక్రమం జరుగుతుందని, అనంతరం 10-30 గంటలకు ఎస్‌బివిఆర్ క్రీడా ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ప్రాంగణంలోనే గొప్ప జానపద, సంగీత విభావరి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సినీ టీవి నేపథ్య గాయకులు, జానపద కళాకారులు పాల్గొననున్నట్లు వారు పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలని విజయమ్మ, రితీష్ రెడ్డి లు పేర్కొన్నారు.

ఆర్థిక మాంత్రికుడు పి.వి.నరసింహారావు

వేంపల్లె, డిసెంబరు 23, ప్రభాతవార్త :

భారత స్వాతంత్ర్య సమర యోధుడు, భారత మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు ఆర్థిక మాంత్రికుడని, ఆర్థిక సంస్కరణల ద్వారా దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుండి గట్టెక్కించాలని కాంగ్రెస్ రాష్ట్ర సమన్వయ కమిటి సభ్యుడు డాక్టర్ ఎన్.తులసిరెడ్డి కొనియాడారు. శుక్రవారం వేంపల్లెలో పి.వి.నరసింహారావు వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి, బహుభాషా కోవిధుడుగా గొప్ప పరిపాలనాదక్షుడిగా, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఆరేళ్ల పాటు పార్టీ అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఏపీ ముఖ్యమంత్రిగా భూ సంస్కరణలు అమలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధ్రువకుమార్‌రెడ్డి, సుబ్రమణ్యం, రామకృష్ణ, ఉత్తన్న, సత్తార్, బ్రది రాఘవయ్య, వెంకటేష్, శివారెడ్డి, శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు క్రిస్‌మస్ వేడుకలు

వేంపల్లె, డిసెంబరు 23, ప్రభాతవార్త :

వేంపల్లెలోని శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ముందస్తు క్రిస్‌మస్ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆ పాఠశాల ఆవరణలో ఏసుక్రీస్తు పాకను ఏర్పాటు చేశారు. అలాగే కేకు కట్‌చేసి చిన్నారులకు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్‌మస్ యొక్క ప్రాముఖ్యతను, ఏసుక్రీస్తు గొప్పతనాన్ని వివరించారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు, వివిధ వేషధారణలు, రకరకాల బొమ్మలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు చేతన్‌రెడ్డి, చైతన్యరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేడు అభివృద్ధి పనులను ప్రారంభించనున్న సీఎం

పులివెందుల, డిసెంబరు 23, ప్రభాతవార్త :

పులివెందులలో పలు అభివృద్ధి పనుల్లో భాగంగా పూర్తయిన నిర్మాణాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం ప్రారంభించనున్నారు. ఇందులో భాగంగా సీఎం పర్యటించే ప్రాంతాలను శుక్రవారం ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం నూతన ఆర్టీసీ బస్టాండు ప్రాంగణంలోని గ్యారేజి వద్ద ప్రజల కోసం భోజనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈయన వెంట పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనరు నరసింహారెడ్డి పాల్గొన్నారు.

చెత్త సంపద కేంద్రాల తనిఖీ

టి.సుండుపల్లి.డిసెంబర్ 23 ప్రభాతవార్త

మండలంలోని సుండుపల్లి పంచాయతీ మరియు పెద్దినేని కాలువు పంచాయతీలలోని చెత్త నుంచి సంపద కేంద్రాలను రాంజేపేట డిఎల్‌పివో కె.నాగరాజు ఈ రోజు ఆకస్మికంగా సందర్శించి అక్కడ చెత్త సంపద కేంద్రాల నిర్వహణను పరిశీలించి సంతృప్తి చెంది తయారైన వర్మి కంపోస్టును దగ్గర ఉన్న రైతులకు మరియు రైతు భరోసా కేంద్రం ద్వారా విస్తృతంగా ప్రచారం చేసి కేజి పది రూపాయలు చొప్పున రైతులకు అమ్మవలనని పంచాయతీ కార్యదర్శికి సూచనలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో మండల ఈఓపిఆర్‌డి కె.రామచంద్రారెడ్డి, కార్యదర్శి సురేష్‌బాబు, మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

వన్యప్రాణులను వేటాడం నేరం

-కొండ గొర్రెను వేటాడిన కేసులో ముగ్గురు అరెస్ట్, ముగ్గురు పరారీ

రామాపురం.డిసెంబర్ 23 ప్రభాతవార్త

మండలంలోని రాచపల్లి పంచాయతీ నాయునివారిపల్లి అటవీ ప్రాంతంలో కొండగొర్రెను చంపిన చేసులో ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు అటవీశాఖాధికారి రవిశంకర్ తెలిపారు. గ్రామంలోని కొంతమంది ఇటీవల కొండ గొర్రెను వేటాడి చంపి మాంసాన్ని విక్రయించినట్లు తెలిపారు. నిందులు వద్ద అరకిలో ఎండబెట్టిన మాంసాన్ని స్వాదీనం చేసుకున్నామని, మరో ముగ్గురు నిందులు పరారీలో ఉన్నట్లు వారు తెలిపారు. మాంసాన్ని పరిశీలించిన నిమిత్తం వెటర్నరీ ఆసుపత్రికి పంపి, పట్టుబడిన నిందుతులను రిమాండుకు తరలిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

ఉత్తమ వైద్య సేవలందించాలి

పలువురు గర్భిణీ మహిళలకు వైద్య పరీక్షలు

కాశినాయన, డిసెంబరు 23 ప్రభాతవార్త :

ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమంలో భాగంగా కాశినాయన మండలం ప్రజా వైద్యశాలలో ఉత్తమ వైద్య సేవలు అందించే లక్ష్యంగా పని చేయాలని డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాసరెడ్డి అన్నారు. మండలంలో ప్రజలకు వైద్య సేవలు అందించినందుకుగాను వైద్యాధికారి డా॥ ప్రశాంతికి వైఎస్సార్ జిల్లా కలెక్టర్ అవార్డుకు ఎంపికయ్యారని, జిల్లా నుండి 5 మందిని ఎంపిక చేయడం, అందులో మండలానికి డా॥ ప్రశాంతిని ఎంపిక చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయం అని పేర్కొన్నారు. శుక్రవారం నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది, సిహెచ్‌వోలకు ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బద్వేలు రెవిన్యూ డివిజన్ డిప్యూటీ వైద్య, ఆరోగ్య అధికారి డా॥ చంద్రహాస రెడ్డి మాట్లాడుతూ ఉత్తమ వైద్య సేవలందించినందుకు గాను డా॥ ప్రశాంతిని శాలువాతో సన్మానించారు. మండల ప్రజలకు వైద్యం రెట్టింపు ఉత్సాహంతో వైద్య సేవలందించాలని తెలిపారు. గర్భవతుల నమోదు, చిన్న పిల్లల నమోదు 100 శాతంగా ఉండాలని, ఎన్‌సిడి 90 శాతంగా ఉండే విధంగా చూసుకోవాలని, ఆన్‌లైన్ వర్క్ ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని సూపర్‌వైజర్, స్టాఫ్‌ను, వైద్య సిబ్బందిని, సిహెచ్‌వోలు, ఆశా కార్యకర్తలకు డా॥ చంద్రహాస రెడ్డి, డా॥ ప్రశాంతి సూచించారు.కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిర్మల, మండల ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసులురెడ్డి, సుబ్బరాయుడు, పబ్లిక్ హెల్త్‌నర్స్ శారద, ఆరోగ్య పర్యవేక్షకులు బాలయ్య, నాగమణి, సిహెచ్‌వోలు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తమలపాకులతో చేసిన అలంకరణలో దర్శనమిచ్చిన వాసవిమాత

వేంపల్లె, డిసెంబరు 23, ప్రభాతవార్త :

వేంపల్లెలో 118ఏళ్ల చరిత్ర గల వేంపల్లె శ్రీవాసవి కన్యకా పరమేశ్వరిదేవస్థానంలో అమ్మవారు ధనుర్మాస పూజల్లో భాగంగా మొదటి శుక్రవారం పురస్కరించుకుని వేంపల్లె ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళా మండలి సభ్యులు వాసవిమాతకు నాగవల్లిదళాలతో(తమలపాకుల)తో అలంకరించినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వడ్లకుంట రాజారావు తెలిపారు. ఉదయాన్నే ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్‌శర్మ సిద్ధాంతి నేతృత్వంలో ఆలయంలో వాసవిమాతకు అభిషేకం, ప్రాకారోత్సవం నిర్వహించి అమ్మవారికి దశ హారతులు, మంత్రపుష్పం, తదితర విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారి ముందు రంగులతో వేంకటేశ్వరస్వామి ముగ్గును వేశారు. జై వాసవి.. జైజై వాసవి.. అంటూ ప్రాకారోత్సవం నిర్వహించారు. అమ్మవారిని పల్లకిలో కూర్చోబెట్టి ఆర్యవైశ్యులు భుజస్కందాలపై ఎత్తుకుని ప్రదక్షిణలు చేశారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగ్యేశ్వరమ్మ, ఉపాధ్యక్షురాలు బైరిశెట్టి నాగలక్ష్మి, కార్యదర్శి గోనుగుంట్ల సంధ్య, సహాయ కార్యదర్శి కాంభోజి నిర్మల, కార్యవర్గ సభ్యులు వడ్లకుంట మృదుల, తోటంశెట్టి సునీత, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల హరికృష్ణ, ఆలయ నిర్వాహకులు మిట్టా మోహన్‌రావు, కామిశెట్టి ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీల అభివృద్ధికి సిఎం కృషి

నందలూరు, డిసెంబరు 23 ప్రభాతవార్త

నందలూరు మండలం ప్రజాపరిషత్ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ ఖాదర్‌బాషాను నందలూరు మండల ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి, వక్ఫ్‌బోర్డు జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, మండల కోఆప్షన్ సభ్యులు కలీమ్ శాలువా కప్పి సన్మానించారు. ఖాదర్‌బాషా మాట్లాడుతూ మండలంలో ఉన్న వక్ఫ్‌బోర్డుకు సంబంధించిన ఇనాము భూములు, పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి సిఎం దృష్టికి తీసుకెళ్లామని, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలాన్ని సందర్శించడం జరిగిందని తెలిపారు. ముస్లిం మైనార్టీలకు సంబంధించి సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్‌సిపి యువజన విభాగ కార్యదర్శి నడివీధి సుధాకర్, జిల్లా బిసి నాయకులు తుమ్మల శ్రీధర్‌గౌడ్, హిమగిరినాథ్, ఆర్యవైశ్య ప్రధాన కార్యదర్శి నరసింహా, మండల మైనార్టీ కన్వీనర్ మన్సూర్‌అలీఖాన్, నందలూరు ఎంపిటిసి సుభాన్, నందలూరు పంచాయతి వైస్ ప్రెసిడెంట్ ఇబ్బు, నవాబుబాషా తదితరులు పాల్గొన్నారు.

రెండు కార్లు ఢీ : తహశీల్దార్, సిబ్బందికి గాయాలు

చిన్నమండెం.డిసెంబర్ 23 ప్రభాతవార్త

మండలంలోని రాయచోటి మదనపల్లి ప్రధాన రహదారిలో చిన్నమండెం సమీపంలోని శుక్రవారం సాయంత్రం అంజి డాబా సమీపాన రెండు కార్లు ఢీకొన్న సంఘటనలో మదనపల్లి ఎంఆర్‌వో శ్రీనివాసులు, డిటి బాబాజాన్, ఎఆర్ఐ ముద్దుక్రిష్ణయాదవ్, విఆర్ఎ శాంతాకుమార్, డ్రైవర్ మహేష్‌లు గాయపడ్డారు. వారు బోలెరో వాహనంలో రాయచోటిలో కలెక్టర్ మీటింగ్‌కు వెళ్లి తిరుగు ప్రయాణంలో వెళుతుండగా బెంగళూరు నుంచి వస్తున్న కారును డ్రైవర్ అతివేగంగా నడిపి ఎంఆర్‌వో వెళుతున్న వాహనాన్ని ఢీకొట్టింది. ఈ సంఘటనలో మదనపల్లి ఎంఆర్‌వో శ్రీనివాసులు ప్రయాణిస్తున్న కారు రోడ్డు పై బోల్తాపడింది. దాంతో ఆ కారులో ఉన్న వారు గాయపడ్డారు. వారి పిర్యాదు మేరకు పోలీస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మండిపల్లికి పదవులు కాదు ప్రజా సమస్యల పరిష్కారమే ముఖ్యం

రాయచోటి: డిసెంబర్ 23 ప్రభాతవార్త

ఆ నాయకుడుకి పదవులు కాదు ప్రజా సమస్యల పరిష్కారమే ముఖ్యమని రాయచోటి పట్టణ ప్రజలు అంటున్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం మదనపల్లి రోడ్డు నుంచి సుద్దలోళ్ల పల్లెకు పోయే రహదారి అంతా గుంతలమయం కావడంతో అక్కడున్న స్తానికులు, ఆ దారిలో వెళ్లే వాహనదారులు ఇబ్బందులు వర్ణాతీతం. పలుమార్లు మున్సిపల్ శాఖ అధికారులు దృష్టికి తీసుకువెళ్లినా సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారు. కానీ వివిధ పన్నుల రూపంలో మున్సిపల్ కార్యాలయానికి వచ్చే ఆదాయంలో ఎక్కడ కూడా రాజీ పడలేదు. అయితే స్థానికులు పడుతున్న ఇబ్బందులను రాయచోటి తేదేపా నియోజకవర్గ నాయకులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అక్కడ నివాస ప్రజలు వారి సమస్యలను విన్న వెంటనే అక్కడున్న పరిస్థితులను స్థానికులతో కలసి వారు పడుతున్న ఇబ్బందులను వారు ప్రత్యక్షంగా చూసి చలించిపోయారు. వెంటనే గుంతలమయమయిన రోడుకు తాత్కాలికంగా మరమ్మత్తుల చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం పనులు కూడా ప్రారంభించి ప్రజల మనిషిగా మారిన రాంప్రసాద్ రెడ్డికి పదవులు కాదు ప్రజల సమస్యలే పరిష్కారమే తన లక్ష్యమని నిరూపించకున్నారు. పుర ప్రజలు ఆయన పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. పనులు దగ్గరుండి విష్ణువర్ధన్ రెడ్డి చేయిస్తున్నారు.అక్కడ ఉండే ప్రజలు ఈ పనికి సహకరిస్తున్నారు.

సమాజానికి ఆదర్శం ఆ తండ్రీకుమారులు

- ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ

ఓబులవారిపల్లె, డిసెంబరు 23, ప్రభాతవార్త:

సమాజానికి ఆదర్శంగా రైల్వేకోడూరు నియోజకవర్గంలో 5 మండలాల్లోనూ ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు అనాథ పిల్లలకు, రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ఆర్థికసాయం అందించడం, పేద విద్యార్థులకు విద్యాభ్యాసం కోసం నిధులు సమకూర్చడం సమాజానికి ఆ తండ్రీ తనయులు ఎంతో ఆదర్శనీయమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం మండల పరిధిలోని చిన్నఓరంపాడు పంచాయతీలో ఉన్న పాలకొండ్రాయ డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు విద్యా సామగ్రి, క్రికెట్ కిట్‌లు ఆటలో ప్రతిభ కనబరిచిన వారికి పంపిణీ చేసినట్లు ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ సృష్టికర్త, వైసీపీ నాయకులు ముక్కా సాయివికాస్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించి పాఠశాలకు అటు రాష్ట్రానికి మంచి పేరు తతీసుకురావాలని ఆయన సూచించారు. ఎక్కడైనా పేద విద్యార్థులు చదువుకు దూరమైన వారు ఉన్నా వారి సమస్యలు మా దృష్టికి తెస్తే వారికి తగినంత తమ శక్తి సామర్థ్యాల మేరకు ఆర్థిక సాయం అందిస్తామన్నారు. సమాజ సేవలో రాణించి సమాజ శ్రేయస్సు కోసం తమ కుటుంబ సభ్యులు ఎప్పుడూ ముందుండి నడిపిస్తామన్నారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వైసీపీ నాయకులు తల్లెం మోహన్ రెడ్డి, భరత్‌కుమార్‌రెడ్డి, బత్తెన వేణుగోపాల్‌రెడ్డి, ముక్కవారిపల్లె సర్పంచ్ శ్రీధర్,స్థానిక వైసీపీ నాయకులు గద్దె పెంచలయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

బద్వేలు అర్బన్, డిసెంబరు 23 ప్రభాతవార్త :

కడప జిల్లా కమలాపురంకు విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని శుక్రవారం ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధతో పాటు పలువురు నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చంతో సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్సీ డి.సి.గోవింద రెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ మాట్లాడుతూ బద్వేలు నియోజకవర్గంలోని సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో బద్వేలు ప్రాంతంలో త్రాగునీరు, సాగునీరు సమస్యతో సతమతమవుతూ ఉండేవారని, బ్రహ్మంసాగర్‌లో 5 టిఎంసీలు నీరు నిల్వ చేసిన పరిస్థితి కూడా లేదన్నారు. బ్రహ్మసాగర్ ప్రాజెక్టుకు రూ.500 కోట్లు ఖర్చు చేసి 15 టిఎంసీలు నీరు నింపిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డితోనే జరిగిందన్నారు.కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ వైస్ ఛైర్మెన్ కల్లూరు రమణారెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

రైతు లేనిదే.. మనుగడలేదు

చిట్వేలి, డిసెంబరు 23 ప్రభాతవార్త

సాంకేతికంగా దేశం ఎంత పురోభివృద్ధి సాధించినా రైతు లేకుంటే మనిషి మనుగడ లేదని చిట్వేలిలోని శ్రీసాయి వికాస్ పాఠశాల కరస్పాండెంట్ తిరుమల రెడ్డయ్య పేర్కొన్నారు శుక్రవారం భారత ఐదో ప్రధాని చరణ్ సింగ్ జయంతికి గుర్తుగా జరుపుకునే 'జాతీయ రైతు' దినోత్సవాన్ని పాఠశాల పిల్లలతో కలిసి ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ పొలంలో పిల్లలకు అవగాహన కల్పించి వారిచే వ్యవసాయ పనులు చేయించారు. దేశానికి రైతు వెన్నుముక అని, పిల్లలు సాంకేతికతో పాటు వ్యవసాయానికి ప్రాధాన్యతనిస్తూ సరికొత్త నూతన పరిజ్ఞానాన్ని కనుగనేదిశగా అడుగులు వేయాలని ప్రధానోపాధ్యాయులు షాజీ భాస్కర్ అన్నారు. సహ ఉపాధ్యాయులు, పిల్లలు ఇందులో పాల్గొన్నారు.

పంతగాని నివాసంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

ఫాస్టర్లకు నూతన వస్త్రాల వితరణ

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 23 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలోని రాష్ట్ర తెలుగుదేశంపార్టీ సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్ నివాసంలో శుక్రవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంతగాని నరసింహప్రసాద్ మాట్లాడుతూ బాల్యదశ నుంచి క్రిస్మస్ పండుగ అంటే తమ కుటుంబ సభ్యులకు ఎంతో ఇష్టమని, ముఖ్యంగా క్రైస్తవ పండుగల్లో అత్యంత ముఖ్యమైన పండుగ అని ఫాస్టర్లతో ముందస్తు క్రిస్మస్ వేడుకలను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. రైల్వేకోడూరు మండలంలోని ముఖ్యమైన ఫాస్టర్లతో ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో పాలొగనడం ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం భారీకేక్‌ను కట్‌చేసి 30 మంది ఫాస్టర్లకు పంచిపెట్టి నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయువత నాయకులు బొక్కసం సునీల్, సూర్యప్రకాష్‌నాయుడు, మందపాటి శంకరయ్య, కూని చంద్రయ్య, దినేష్, బిసి నాయకులు ఎం.అమర్ తదితరులతో పాటు ఫాస్టర్‌లు మార్క్ యేసున్నా, బర్నబాస్, అహరోన్, రమణపాల్, విక్టర్, లూథర్ పాల్గొన్నారు.

భూములు రిసర్వేలో విఆర్‌వోలు మరియు సర్వేయర్ల పాత్ర కీలకం

-జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్

రాయచోటి. డిసెంబర్ 23 ప్రభాతవార్త

వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం కింద భూములు రీ సర్వేలో విఆర్‌వోలు మరియు సర్వేయర్‌ల పాత్ర కీలకమని, భూములు రీసర్వే ప్రక్రియ వేగవతం చేయాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ తహశీల్దార్‌ను, సర్వే అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాల్‌లో కలెక్టర్ మాట్లాడుతూ వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం కింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 100 ఏళ్ల తర్వాత గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో భూ రికార్డుల రీసర్వేకు పెద్ద పీట వేసిందన్నారు. గ్రౌండ్ ట్రుతింగ్ రీ సర్వేకు పడుతున్న సమయం మొదలయిన అంశాలపై ఆయన అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే రీ సర్వే ఆలస్యం కావడానికి గల కారణాలను కలెక్టర్ సంబందిత అధికారులను అడిగారు. దళిత మరియు గిరిజనులకు స్మశాన వాటిక ఏర్పాటు కొరకు స్థలం గుర్తించాలని సూచించారు. భూ రికార్డలు శుద్ధీకరణకు సంబందించి 7 నుంచి 10 రోజులు వ్యవధిలో కనీసం 50 సర్వేల లక్ష్యాన్ని పూర్తి చేయాలని కలెక్టర్ విఆర్‌వోలు, సరేవ అధికారులను ఆదేశించారు. విఆర్‌వో, సర్వేయర్‌లు ఒక గ్రామాన్ని మూడు నెలల వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశానికి జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, రాయచోటి, మదనపల్లి, రాజంపేట ఆర్‌డివోలు రంగస్వామి, మురళీ, కోదండరామిరెడ్డి, తహశీల్దార్‌లు సర్వే అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కనక దుర్గమ్మ అమ్మవారికి విశేష పూజలు

బద్వేలు అర్బన్, డిసెంబరు 23 ప్రభాతవార్త :

ధనుర్మాసం పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణంలో వెలసిన శ్రీశ్రీ శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారికి ఆలయ పూజారి ప్రదీప్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో తెల్లవారుజామునే వివిధ రకాల ప్రత్యేక పూజలతో పాటు పంచామృతాభిషేకం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం పలువురు మహిళల ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం, వెయ్యి నామాలతో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. పలువురు మహిళలు అమవాస్య పురస్కరించుకొని స్వచ్ఛమైన కొబ్బరి నూనెలో ఎర్ర ఒత్తి వేసి ప్రత్యేక దీపాలు సమర్పించుకున్నారు. అనంతరం ప్రత్యేక బ్యాండు మేళతాళాల మధ్య కనక దుర్గమ్మ అమ్మవారికి గుడి ఉత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గుడి ఉత్సవ కార్యక్రమంలో విశేష సంఖ్యలో మహిళలు మరియు పలువురు భక్తులు పాల్గొని అమ్మవారికి కాయా కర్పూరం సమర్పించుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు, మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, వడ్లపూటి నాగభూషణం, దర్శి సుబ్బరాజాతో పాటు పలువురు ప్రత్యేక తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పబ్బతి వసంత లక్ష్మి, దొంతంశెట్టి శిరీష, కొలిశెట్టి గీతా లక్ష్మి, పబ్బతి శ్రీదేవి, పబ్బతి వెంకట సుధామణి, యాదాళ్ళ రత్నమ్మ, మెంటా సుభాషిణితో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మహిళపై దాడి - పోలీసులకు ఫిర్యాదు

ఓబులవారిపల్లె, డిసెంబరు 23, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలం నూకనపల్లి గ్రామానికి చెందిన షేక్ మౌలాని అనే మహిళపై అదే గ్రామానికి చెందిన జాకీర్, హిమాస మరికొందరు కుటుంబ సభ్యులు దాడి చేసి గాయపరిచినట్లు ఓబులవారిపల్లె పోలీసులకు ఫిర్యాదు చేశామని ఆమె తెలిపారు. ఆమె వివరాల మేరకు తన కుమార్తెను జాకీర్ దుర్బాషలాడడంతో ఆమె అడగగా ఒక్క సారిగా వారి కుటుంబ సభ్యులునలుగురు కింద పడేసి తనను చేతులు, కాళ్లతో, కర్రలతో దాడి చేసినట్లు తెలిపారు. పోలీసులు విచారించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వైకాపా సీనియర్ నేత అష్జల్‌ఖాన్ కుమారుడు

రషీద్‌ఖాన్ వివాహ వేడుకలకు హాజరైన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి

కడప కార్పొరేషన్, డిసెంబరు 23, ప్రభాతవార్త:

ఫుడ్ నేషన్ అధినేత, మా కుమారుడు రషీద్‌ఖాన్ వివాహానికి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రావడం శుభ పరిణామమని వైక